




# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 29 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 12 ఆదివారం మే 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -29 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 12 SUNDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00


# కోనా దళంతో హెూరెత్తిన బాపట్ల!!

## ప్రత్యర్థుల కుయుక్తులకు చెక్ పడనుందా ??

- గెలిచి మంత్రిగా మీ ముందుకు వస్తా
- బాపట్ల ను మరింత అభివృద్ధి సాధిద్దాం
- ప్రజల ఆశీసులు ఎంతో అవసరం
- వైసిపి ఎంఎల్యే అభ్యర్థి కోనా రఘుపతి







రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 11 : తిరిగి గెలిచి మంత్రిగా మీ ముందుకు వచ్చి బాపట్ల ను ప్రపంచపటంలో అత్యున్నత స్థాయిలో నిలుపుతానని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు మరియు వైసిపి అభ్యర్థి కోనా రఘుపతి అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో భారీ ర్యాలి నిర్వహించారు. షుమారు 1000 మంది వైసిపి కార్యకర్తలు మరియు నాయకులతో ద్విచక్రవాహనాలు, కార్లు తో తన స్వగృహం నుండి ప్రారంభమైన ర్యాలి పాత బస్ స్టాండ్, గడియార స్థంభం మీదుగా సూర్యలంక రోడ్డు వరకు ఈ ర్యాలి నిర్వహించారు. అనంతరం స్థానిక శ్రీ క్షీర భావన్నారాయ స్వామి దేవాలయం వద్ద ఆయన ప్రసంగిస్తూ ప్రతి మహిలకి ఆర్థిక స్థిరత్వాన్ని ఇచ్చిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నారు. ప్రతి విద్యార్థికి ఉన్నత విద్యకు ప్రోత్సాహాన్ని అందించిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అన్నారు. ప్రతినిత్యం పేదవాడి పక్షాన నిలబడి నిస్వార్థంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించిన ప్రభుత్వం కేవలం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఇప్పుడు జరిగేది జగన్ నిస్వార్థమైన, నిజాయితి పరుడైన జగన్ మోహన్ రెడ్డికి మరియు వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రెస్ అయిన చంద్రబాబు నాయుడుకు మధ్య ఎన్నికల పోరు జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు వెన్నుపోటు రాజకీయం బాపట్ల వరకు సోకిందని, నిన్నటివరకు తన వద్ద ఉంది ఎంతో లబ్ది పొందిన వారంతా తనను వదిలి వెన్నుపోటుకు కేరాఫ్ అయిన తెలుగుదేశం పార్టీ లోకి చేరారన్నారు. దానివలన తనకు నష్టం ఏమి లేదని, ఎవరి స్వార్ధ రాజకీయాలు వారు చుసుకుంటున్నారని, ఎంతమంది కలిసి వచ్చినా ప్రజలు తన వెంట ఉన్నారన్నారు. రానున్న కాలంలో పక్కరాష్ట్రాలకు అతి చేరువగా ఉన్న సూర్యలంక తీరాన్ని టూరిజం హబ్ గా తీర్చి దిద్దుతానన్నారు. పట్టణంలో రెండు లేన్ల రోడ్డు నిర్మించడమే కష్టం అని ఎందరో భావించారని, కాని తనకు ఉన్న పరిచయాలతో 4 లేన్ల రోడ్డు ను నిర్మించడమే కాకుండా అభివృద్ధికి 75 కోట్ల రూపాయలు సాంక్షన్ చేపించడం జరిగిందన్నారు. గెలిచినా దగ్గర నుండి తాను ఇచ్చిన హామీ ప్రకారం బాపట్ల కు జిల్లా కేంద్రం తీసుకురావడం జరిగిందని, ప్రభుత్వ మెడికల్ కళాశాల సాధించడం జరిగిందని, షుమారు 1000 కోట్ల రూపాయల సంక్షేమ నిధులను సాధించడం జరిగిందన్నారు. అదే విధంగా 1200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి అందించని విధంగా తాను అడిగిందే తడవుగా ప్రతి ఒక్కరికి జగనన్న (మిగతా 2వ పేజీలో)

## ఐటీ కేంద్రంగా తిరుపతిని తీర్చిదిద్దుతాం: జేపీ నడ్డా



తిరుపతి: ప్రజల ఉత్సాహం చూస్తుంటే ఏపీలో కూటమి విజయం ఖాయమని అర్థమవుతోందని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతిలో రోడ్‌షో నిర్వహించారు.తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ దేశాభివృద్ధికి మోదీ ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. తిరుపతి ఎంతో గొప్ప పుణ్యక్షేత్రమని.. మోదీ ఈ నగరాన్ని ఐటీ కేంద్రంగానూ తీర్చిదిద్దుతారన్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వచ్చేలా చూస్తామని చెప్పారు.

## కోనాను ఓడించడమే లక్ష్యంగా పని చేద్దాం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 11 : టీడీపీ, బీజేపీ,జనసేన బాపట్ల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ రాజు స్వగృహంలో, వేగేశన నరేంద్ర వర్మ ప్రచార్వం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి ఎక్కువ పోలింగ్ శాతం నమోదుకావాలని, ప్రజలందరూ బాధ్యతగా ఓటెయ్యాలని కోరారు. ప్రచారంలో పాల్గొని నరేంద్ర వర్మ రాజుగారి విజయానికి మద్ధతు తెలిపిన ప్రతి ఒక్క కార్యకర్తకు ధన్యవాదాలు తెలుపుతూ ఇదే స్పూర్తితో మే13 జరిగే పోలింగ్ లో ఆఖరి ఓటు పోల్ అయ్యే ఆఖరి క్షణం వరకూ ప్రతొక కార్యకర్త, టీడీపి, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు పని చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. గత అయిదేళ్ల వైసీపి అరాచక పాలనలో జరిగిన అన్యాయాలను గుర్తుంచుకుని, కోన రఘుతి లాంటి నాయకుడికి ఓడించాలని ఆయన మీడియా ముఖంగా ప్రజలను కోరారు. నిన్న జరిగిన ర్యాలీలో మూడు పార్టీల నాయకుల కష్టాన్ని ప్రజలు పూర్తిగా సహృదయంతో తీసుకున్నారన్నారు. వైసీపీ పాలనలో బాపట్ల ప్రజలు అయిదేళ్లు నరకం చూశారని, ఇలాంటి పరిస్థితుల నుంచి పూర్తిగా బయటపడాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి, ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ రాజుగారిని, ఎంపీగా తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారిని గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. ఇల్లు కట్టుకోవాలంటే లంచం, కట్టుకున్న ఇంటికి మెరక తోలించుకోవాలన్నా లంచం, ఇలా లంచం లేకుండా గడచిన అయిదేళ్ల కాలంలో బాపట్లలో ఏ పని జరగలేదని ఆయన వైసీపీని విమర్శించారు. ఇసుక పాలసీ వల్ల భవన నిర్మాణ కార్మికులు సైతం కోల్పోయి నరకయాతన అనుభవించారని, గంజాయి నిర్మూలన కోసం బాధ్యతగల పదవిలో ఉండి కూడా కోన రఘుపతి ఒక్క ప్రకటన కూడా చేయకపోవడం శోచనీయం అన్నారు. ఆయన హయాంలో ప్రతి పల్లెకు గంజాయి వ్యాపించి, యువత నిర్వీర్యమైందని రఘుపతిపై అన్నం సతీష్ మండి పడ్డారు. రానున్న అయిదేళ్లు ప్రజలు ఆనందంగా జీవించేలా నరేంద్ర వర్మ పాలన ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎన్ డి ఎ పాలనలో ఇసుక కొనే ప్రసక్తి ఉండదన్నారు. కోన రఘుపతి చేసిన దుర్మార్గాలకు చెక్ పెట్టే డేట్ వచ్చేసిందని టీడీపి మిత్రపక్ష కూటమి గెలుపు పక్కా అని అన్నారు. బాపట్ల లో తన తండ్రి విగ్రహాన్ని పెట్టడం కోసం చీలు రోడ్డులో గల పురాతన ఆలయాన్ని ద్వంసం చేయాలనుకున్న కోనరఘుపతి సరైన మూల్యం చెల్లించుకుంటాడని, ప్రజలే తగిన విధంగా బుద్ధి చెప్తారని అన్నం సతీష్ ప్రభాకర్ గారు మీడియా ముఖంగా తెలిపారు. జనసైనికులు ఒక్క ఓటు కూడా వృథా కాకుండా చూడాలని పవన్ కళ్యాణ్ గారి త్యాగానికి, ఆయనపై తమకున్న అభిమానానికి నరేంద్ర వర్మ రాజు గారి గెలుపే సమాధానం కావాలని (మిగతా 2వ పేజీలో)

## స్వగ్రామాల ప్రయాణంతో రహదారులు ఖాళీ అవుతున్న హైదరాబాద్



హైదరాబాద్ : ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఎన్నికల కోసం తెలంగాణలో ఉద్యోగ వ్యాపార రీత్యా ఉంటున్న వారు దాదాపుగా పూర్తిస్థాయిలో తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు స్వరాష్ట్రానికి వస్తున్నారు. నిత్యం తిరిగే రైళ్లు కాకుండా రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లు ను ఏర్పాటు చేసిందని చెప్తున్నారు. అలాగే రోజు తిరిగే బస్సులు కాకుండా ఇప్పటికే తెలంగాణ ఆర్టీసీ సర్వీసులు గానీ ఆంధ్ర ప్రదేశ్ ఆర్టీసీ సర్వీసులు గానీ వేల సంఖ్యలో బస్సులు టికెట్లు బుక్ అయినట్లుగా సమాచారం. అలాగే కర్ణాటక నుంచి వందల్లో బస్సులు ఇప్పటికే టికెట్స్ బుక్ అయినట్లు తెలిసింది. బస్సులలో, రైళ్లలో వచ్చే వారి కంటే కార్లలో వచ్చేవారు సంఖ్య దీనికంటే మూడు నాలుగు రెట్లు అదనంగా ఉండొచ్చని అన్నారు. రాష్ట్రానికి వచ్చే సరిహద్దుల్లో ఉన్న టోల్ గేట్ల దగ్గర కిలోమీటర్ల దూరం వాహనాలు నిలిచిపోయినట్లుగా కూడా సదరు మిత్రుడు చెప్పటం గమనార్హం.

## నా సోదరి షర్మిలను లోక్‌సభకు పంపించాలి: కడప సభలో రాహుల్‌గాంధీ



కడప: తన తండ్రికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోదరుడు లాంటివారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. వాళ్లిద్దరూ అన్నదమ్ముల్లా ఉండేవారని చెప్పారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కడపలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఛార్జిషీట్‌లో వైఎస్‌ఆర్ పేరును కాంగ్రెస్ పార్టీ చేర్చలేదని స్పష్టం చేశారు. ఎవరో వారి స్వలాభం కోసం చేసిన పని ఇది అని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ విలువలు, సిద్ధాంతాలు పార్లమెంటులో వినపడాలంటే తన సోదరి వైఎస్ షర్మిలను గెలిపించాలని కోరారు. ఆమెను గెలిపిస్తామని ప్రజలు తనకు మాటివ్వాలన్నారు. అంతకుముందు ఇడుపులపాయలో వైఎస్‌ఆర్ సమాధి వద్ద రాహుల్ నివాళులర్పించారు.

**భారత్ జోడో యాత్రకు వైఎస్‌ఆర్ పాదయాత్రే స్ఫూర్తి**

"రాజశేఖర్‌రెడ్డి ఏపీకే కాదు.. దేశం మొత్తానికే దారి చూపించారు. భారత్ జోడో యాత్రకు వైఎస్‌ఆర్ పాదయాత్రే స్ఫూర్తి. పాదయాత్రల ద్వారానే ప్రజల సమస్యలు తెలుస్తాయని భారత మొత్తం చేపట్టాలని వైఎస్‌ఆరే నాకు చెప్పారు. తండ్రిలా ఆయన మార్గదర్శనం చేశారు. దిల్లీలో ఏపీ ఆలోచనలను ప్రతిధ్వనించేవారు. వైఎస్‌ఆర్ సిద్ధాంతమే కాంగ్రెస్ సిద్ధాంతం. రాజశేఖర్‌రెడ్డి సిద్ధాంతం ఎప్పుడూ భాజపాకు వ్యతిరేకమే. జగన్ మాత్రం భాజపాను పల్లెత్తు మాట కూడా అనట్లేదు. అందుకు కారణం.. ఆయనపై ఉన్న అవినీతి కేసులే. విభజన సమయంలో రాష్ట్రానికి కేంద్రం ఎన్నో హామీలిచ్చింది. ప్రత్యేకహెూదా, పోలవరం, కడప స్టీల్‌ప్లాంట్.. ఇలా ఎన్నో హామీలు నెరవేరలేదు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి ఉంటే ఇవన్నీ పూర్తయ్యేవి. మేం అధికారంలోకి వస్తే ఇవన్నీ నెరవేరుస్తాం. పదేళ్ల పాటు ప్రత్యేకహెూదా ఇస్తాం.

**మోదీ కొందరినే కోటీశ్వరులను చేశారు**

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విప్లవాత్మక మార్పులు తెస్తాం. రెండు లక్షల రుణమాఫీ, కేజీ టు పీజీ ఉచిత విద్య, యువతకు రెండున్నర లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. పేదలకు రూ.5 లక్షలతో ఇల్లు కట్టిస్తాం. మహిళల ఖాతాల్లో ప్రతి నెలా రూ.8,500 జమ చేస్తాం. మోదీ కొందరినే కోటీశ్వరులను చేశారు. మేం లక్షలమందిని చేస్తాం. కొందరు మమ్మల్ని పేదలను సోమరిపోతులను చేస్తున్నామంటున్నారు. మోదీ కొదరికి రూ.లక్షల కోట్ల మేలు చేస్తే దాన్ని అభివృద్ధి అంటున్నారు. మేం చేయాలనుకున్నది చేసి చూపిస్తాం. రైతు రుణమాఫీ చేసి తీరుతాం. భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తే ప్రజలు భాజపాకు ఎలా బుద్ధిచెబుతారో చూడండి" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

**సీఎం పదవి చేపట్టగానే జగన్ మారిపోయారు..**

కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. వైకాపా పాలనపై తీవ్ర విమర్శలు చేశారు."గత ఎన్నికలకు ముందు మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చిన వైకాపా.. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేస్తోందన్నారు. వాళ్లు ఏ బ్రాండ్ మద్యం అమ్మితే అదే కొనాలి.. తాగాలి. అన్నీ మాఫియాలే.. ల్యాండ్, శాండ్, లిక్కర్. సొంత చిన్నాన్నను చంపిన వారిని జగన్ వెంటబెట్టుకుని తిరుగుతున్నారు. ఐదేళ్లుగా నిందితుడిని కాపాడటమే కాదు.. మళ్లీ ఎంపీ టికెట్ ఇచ్చారు. ఇలాంటి అన్యాయాలు ఎదుర్కొనేందుకే నేను ఎంపీగా పోటీచేస్తున్నా. సీఎం పదవి చేపట్టగానే జగన్ మొత్తం మారిపోయారు. వివేకా హత్యపై సీబీఐ విచారణ కోరి.. ఆ తర్వాత అవసరం లేదన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 11 : ప్రశాంత వాతావరణంలో బాపట్ల జిల్లాలో ఎన్నికలు నిర్వహించడానికి సంసిద్ధమయ్యామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం 6 నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించారు. పౌరులు స్వేచ్ఛగా ఓటు వేయడం కొరకు 120 శాతం పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. 12వ తేదీన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ యంత్రాలు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులంతా సాయంత్రం నుంచి తమ ప్రచారాలను నిలిపివేయాలన్నారు. ముందస్తు అనుమతి తీసుకుంటేనే కేవలం ఇంటింటా ప్రచారానికి నలుగురితో కలిసి అభ్యర్థి వెళ్లవచ్చన్నారు. హోర్డింగులు, పార్టీ గుర్తులు, కరపత్రాలతో ప్రచారాలు చేయరాదన్నారు. ఎన్నికల సమయంలో ఎగ్జిట్ పోల్స్ ప్రచురణ, ప్రసారాలు నిషేధమన్నారు. పోలింగ్ రోజున అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి మూడు వాహనాలు అనుమతిస్తామన్నారు. ఒక్కొక్క వాహనంలో ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయరాదని, అలా చేసినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి రంజిత్ బాషా చెప్పారు. జిల్లావ్యాప్తంగా ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమ్ లు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రూ.5.30కోట్ల విలువచేసే మద్యం, బంగారం, వెండి ఆభరణాలు, బహుమతులు, ప్రచార సామగ్రి, తదితరమైన వాటిని సీజ్ చేశామన్నారు. సి-విజిల్ యాప్ లో వచ్చిన 735 ఫిర్యాదులను 32 నిమిషాల్లోనే పరిష్కరిస్తున్నామని చెప్పారు. కోడ్ ఉల్లంఘించిన నలుగురు రెగ్యులర్ ఉద్యోగులను సస్పెండ్ చేశామని, 31 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, 42 మంది వాలంటీర్లను తొలగించామన్నారు. రాజ్యాంగం కల్పించిన ఏంతో విలువైన ఓటు హక్కును పౌరులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గత ఎన్నికలలో సుమారుగా 86% ఓటింగ్ జరగ్గా, ప్రస్తుతం మరింత పెరగాలన్నారు. ఓటర్లు చైతన్యవంతులై ఖచ్చితంగా ఓటు వేయాలని ఆయన సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల కొరకు సక్షం యాప్ అమల్లోకి వచ్చిందని, ముందస్తుగా నమోదు చేసుకున్నవారికి వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికలు సమీపించినందున ఈసిఐ డ్రైడేగా ప్రకటించడంతో మద్యం విక్రయాలను నిలిపి వేశామని కలెక్టర్ చెప్పారు. రెండు వాహనాలు స్వాధీనం చేసుకోగా, లౌడ్ స్పీకర్ పై 9 కేసులు, అక్రమ మద్యంపై 14కేసులు, మరో 19 మంది మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. పోలింగ్ రోజున బల్క్ ఎస్ఎంఎస్ లు పంపినా, ముందస్తు అనుమతి లేకుండా పత్రికలలో ముద్రించడం, టీవీ చానల్స్ లో ప్రసారాలు చేసినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. 1,030 పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసి కలెక్టరేట్ నుంచి నిఘా ఉంచుతామన్నారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ యంత్రాలు ఒంగోలులోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరుస్తారన్నారు. ఎన్నికల సమయంలో బాపట్ల జిల్లాలో గొడవలు, అల్లర్లు నియంత్రణకు పదివేల మందిని బైండోవర్ చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం ముగుస్తుందని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు అయిదుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడరాదన్నారు. అక్రమ మద్యం, నగదు, బహుమతులతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా పోలీస్ పెట్రోలింగ్ టీమ్ లు సంచరిస్తాయన్నారు. మిగిలిన టీమ్ లు సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. రానున్న 48 గంటలలో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలోని పోలీస్ బలగాలే గాకుండా తమిళనాడు రాష్ట్రం నుండి 250 మంది పోలీసులు, 5 బిఎస్ఎఫ్, 3 టి.ఎస్.ఎస్.పి, 1 ఐటిబిపి కంపెనీల సాయుధ బలగాలు జిల్లాలో విధులు నిర్వహిస్తాయన్నారు. జిల్లాలో మొత్తం 913 పోలింగ్ ప్రాంతాలలో 1,510 పోలింగ్ కేంద్రాలున్నాయన్నారు. 269 ప్రాంతాలలో 337 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. గతంలో జరిగిన గొడవలు, ఇతర అవాంఛనీయ ఘటనలను దృష్టిలో ఉంచుకుని, అదనంగా పోలీసు బందోబస్తు నియమించామన్నారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రితో వెళ్లే పోలింగ్ సిబ్బందికి సాయుధ బలగాలు ఎస్కార్ట్ గా వెళ్తాయని ఎస్పీ చెప్పారు. పోలింగ్ తదుపరి ఈవీఎంలు స్ట్రాంగ్ రూమ్ లోకి వెళ్లేంతవరకు అత్యధిక ప్రాధాన్యత కింద ఎస్కార్ట్ ఉంటుందన్నారు. వీరి భద్రతకు ఏటువంటి ఆటంకం కలుగకూడదు, ఒకవేళ ఈ రెండు రోజులు ఎవరైనా ఎక్కడైనా గొడవలకు పాల్పడినా, ఈవీఎంలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించినా, పోలింగ్ సిబ్బందిపై గొడవలకు, దౌర్జన్యానికి పాల్పడితే వారిపై అత్యంత తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ జరిగే రోజున పోలీస్ సిబ్బందితోపాటు ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి., మాజీ సైనికులు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తారన్నారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిదిలో ఎలాంటి వాహనాలకు అనుమతి లేదన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఎన్నికల నియమాలను తప్పక పాటించాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 11 : 44 సెక్షన్ అమలులో ఉన్నందున 5 గురుకు మించి గుంపులుగా తిరగరాదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. శనివారం జిల్లా ఎస్పీ చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. చీరాల నియోజకవర్గం లోని వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో వున్న పాఠశాల, పాఠశాల, పర్చూరు నియోజకవర్గం లోని చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలోని కడవకుదురు గ్రామంలోని పాఠశాల, అద్దంకి నియోజకవర్గం లోని జె.పంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చందలూరు గ్రామంలోని పాఠశాల, నూజెల్లపల్లి గ్రామంలోని పాఠశాల, కొరిసపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పమిడిపాడు గ్రామంలోని పాఠశాల, రావినూతలలోని పాఠశాల, మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అద్దంకి రోడ్ లో వున్న పాఠశాల, బొడ్డువాని పాలెం గ్రామంలో వున్న పాఠశాల, అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో కాకానిపాలెంలోని పాఠశాల లలో వున్న సమస్యాత్మక పోలీస్ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించి పోలింగ్ కేంద్రాల చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని, తగిన లైటింగ్, బ్యారికేటింగ్ ఏర్పాటు చేయించుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 13న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం బాపట్ల జిల్లాలో పోలీస్ శాఖ అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉన్నదని, ఈవీఎం రవాణా కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 1510 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 269 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈరోజు చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాలలోని కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లను, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడానికి గల కారణాలను, ఆ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏటువంటి వివాదాలు చోటుచేసుకున్నాయి, పోలింగ్ బూత్ లో వెబ్ కాస్టింగ్ ఎలా జరుగుతుంది, లైటింగ్ ఎలా ఉన్నది, %ు% లైన్ లు ఎలా ఏర్పాటు చేస్తున్నారు అనే విషయాలు పరిశీలించి స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రవాణా చేసే సమయంలో గాని, పోలింగ్ సిబ్బంది మీద గాని, పోలింగ్ సమయంలో గానీ ఎవరైనా గొడవలు చేస్తే వారి మీద తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈరోజు సాయంత్రం 6 గంటల నుండి ఎన్నికలు ముగిసేంత వరకు 48 గంటల పాటు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉండటం వలన ఐదుగురుకు మించి ఎవరు గుంపులుగా తిరగరాదన్నారు. అభ్యర్థి డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించుకోవచ్చునన్నారు. అయితే అభ్యర్థితో పాటు మొత్తం ఐదు మంది మాత్రమే ఉండాలన్నారు. అంతకంటే ఎక్కువ మంది వుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకునేవారు మాత్రమే ఉండాలన్నారు. ఇతరులను, వాహనాలను అనుమతించబడవన్నారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థి వాహనాలను మాత్రమే అనుమతించబడతాయన్నారు. అవి కూడా ఆర్వో అనుమతి పొందిన మూడు వాహనాలు మాత్రమే అనుమతిస్తారని, వాహనాలలో ఐదుగురకు మించి ఉండరాదన్నారు. ఓటింగ్ జరుగుతున్న



విధానాన్ని పరిశీలించేందుకు అభ్యర్థిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు. పోలింగ్ రోజున సేవలను పోలింగ్ కేంద్రాల వద్ద ఉపయోగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రూట్ మొబైల్, క్యు.ఆర్టి టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను ఏర్పాటు చేశామని వీరు సమన్వయంతో పనిచేస్తూ అన్ని ప్రాంతాలను కవర్ చేసేలాగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మద్యం, నగదు, ఇతర ఆకర్షకాలను పంపిణీ చేస్తుంటే సి-విజిల్ యాప్ ద్వారా గాని లేదా నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్ కు గాని తెలియచేయడం వలన వెంటనే చర్య తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు చీరాల డీఎస్పీ బి. ప్రసాద్, అద్దంకి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.కృష్ణయ్య సంబంధిత పోలీస్ స్టేషన్ ఏస్.హెచ్.ఓ లు తదితరులు వున్నారు.


# కోనాను ఓడించడమే లక్ష్యంగా పని చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

జనసైనికులను ఉద్దేశించి మాట్లాడారు. బాపట్ల టీడీపి కూటమి మిత్రపక్ష ఎమ్మెల్యే అభ్యర్థి నరేంద్ర వర్మ రాజు గారు మాట్లాడుతూ ప్రచార పర్వం విజయవంతంగా పూర్తి కావడానికి కారకులైన టీడీపి,బీజేపీ, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపట్లలో వైసీపి అరాచకాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని, ఈ ఎన్నికల్లో కోనరఘుపతిని ఓడించి అయిదేళ్ల పాలనలో జరిగిన అరాచకాలకు, అక్రమాలకు ప్రతీకారం తీర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా తనను, తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని ఎంపీగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు చేపట్టి యువతను పెడదారి పట్టించిన కోన రఘుపతికి ప్రతి తల్లి, తండ్రి సరిగ్గా బుద్ధి చెప్పాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే విద్యాలయాల్లో అద్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక కమిటీగా ఏర్పాటు చేసి, గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలకు యువత బానిసలు కాకుండా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక ఫోర్స్ ను ఏర్పాటు చేసి గంజాయి మూకలపై ఉక్కు పాదం మోపుతాన్నారు. ల్యాండ్ కన్వర్షన్ కోసం ఎకరాకు అయిదు నుండి పది లక్షల రూపాయలను లంచంగా తీసుకున్న కోన రఘుపతి చరిత్ర బాపట్ల మొత్తానికి తెలుసన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఇసుక అమ్మకాలు చేసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన కోనరఘుపతి ని ఓడించాలన్నారు. సంకీర్ణ ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ విధానానికి వ్యతిరేకమని, ఈ విధానాన్ని రద్దు చేసి ప్రజల ఆస్తులను సంరక్షించే అన్ని బాధ్యతలను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ప్రజలకు హామీ ఇచ్చారు. సైకిల్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా వేగేశన నరేంద్ర వర్మ అనే తనను ఎమ్మెల్యేగానూ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ని ఎంపీగా గెలిపించాలని వేగశన ప్రజలను మరోసారి అభ్యర్థించారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో కాపీని తగలబెట్టిన ఎమ్మెల్యే ఏలూరి

రాయల్ జర్నలిజం ( పర్చూరు ) మే 11 : దేశంలో ఇప్పటివరకు బిజెపి పాలిత రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రంలోనూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయలేదని, ప్రజల భూములను భక్షించే ఈ చట్టంపై ఆంధ్రప్రదేశ్లోని ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 512 జీవో కాపీలను ఎమ్మెల్యే ఏలూరి దహనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక ముఖ్యమంత్రి రైతులకు సంబంధించిన భూములపై ఫోటోలు వేయించుకున్నాడన్నారు. రైతుల భూములపై సీఎం ఫోటోలు ఎందుకని ఏలూరి ప్రశ్నించారు.ల్యాండు శాండు వైను మైను గంజాయి డ్రగ్స్ ఎర్రచందనం రేషన్ బియ్యం మాఫియా ద్వారా ఎనిమిది లక్షల కోట్లు స్వాహా చేశారన్నారు. భూములు కబ్జా చేసేందుకు సివిల్ కోర్టులు అడ్డంకి గా ఉన్నాయని కోర్టుల రక్షణను తొలగించడానికి రెవిన్యూ అధికారులకు సివిల్ కోర్టులు అధికారాలని కట్టబెడుతూ ల్యాండ్ టైటిలింగ్ ఆక్ట్ తీసుకు వచ్చారన్నారు. ప్రజల భూములను కబ్జా చేసేందుకు జగన్ రెడ్డి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో నెంబర్ 512 ద్వారా అక్టోబర్ 31 2023 నుంచి అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ జీవో ద్వారా ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్ పర్సన్ కమిషనర్ సభ్యులను నియమిస్తూ 29 డిసెంబర్ 2023 న ఉత్తర్వులు ఇచ్చారు దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ చట్టాన్ని చేయకముందే ఆంధ్రప్రదేశ్లో ఈ చట్టాన్ని ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు జగన్ రెడ్డి బినామీ కంపెనీకి ఇండోసోల్ కంపెనీకి ఒక్క రామాయపట్నం పరిసరాల్లోనే 8500 ఎకరాల రైతుల భూముల్ని కారు చవుగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు ఇలాగే రాష్ట్రమంతా జగన్ భూ మాఫియా లక్షలాది ఎకరాలు కబ్జా చేయడానికి ఈ చట్టం చేశారు అన్నారు జగన్మోహన్



రెడ్డికి ఓటు వేయడం అంటే మన భూ హక్కుల్ని మన ఆస్తిపై ఉన్న హక్కుల్ని అధికారాల్ని పూర్తిగా వైకాపా నాయకులకు కట్టబెట్టి నట్లేనని అన్నారు.ఈ చట్టంలోని సెక్షన్ 5 లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ నియామకం గురించి ఉంది. ఏ వ్యక్తి నైనా టిఆర్ఓగా నియమించవచ్చని అందులో ఉంది జగన్ ముఠాకి చెందిన వాళ్ళని ఎవరినైనా నియమిస్తారు ల్యాండ్ టైటిల్ రిజిస్టర్ లో జగన్ ముఠాకి చెందిన వారి పేర్లు రాయించుకొని భూకబ్జాకి పాల్పడే అవకాశం ఉంది ఎవరైనా తప్పుడు క్లెయిమ్ దాఖలు చేస్తే ఆస్తి వివాదంలో ఉన్నట్టు డిస్ప్యూట్ రిజిస్టర్ లో టిఆర్ఓ నమోదు చేస్తారు దీనిపై నిజమైన యజమాని సివిల్ కోర్టుకు వెళ్లేందుకు అవకాశం లేకుండా ఈ చట్టం నిరోధిస్తుంది ఇక అనేక రకాల ప్రమాదకర సెక్షన్లు ఈ చట్టంలో ఉన్నాయి దీని ద్వారా వైసిపి లక్షణాది ఎకరాలు కొల్లగొట్టేందుకు ఈ భూభాక్షక చట్టం తీసుకువచ్చారన్నారు.మన ఆస్తులు కాపాడుకోవడానికి మన భూమికి రక్షణ ఉండాలన్న వైకాపా ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెప్పాలని ప్రజలందరూ ప్రజా కూటమికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వెయ్యాలన్నారు.

# ఎన్నికల ప్రక్రియ నిశితంగా పరిశీలించాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 11 : ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించడానికి కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం పరిశీలించారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ కెమెరాలు అమర్చడం, వాటి పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. తదుపరి సి-విజిల్ యాప్ కంట్రోల్ రూమ్ పరిశీలించారు. తొలుత బాపట్ల హైస్కూల్ లో ఏర్పాటుచేసిన బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. 202 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రి తరలించడానికి చేసిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సమస్యల రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, తహసిల్దార్ శ్రావణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మే 11 : బాపట్ల జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు సూక్ష్మ పరిశీలకులు, ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలు, ఓపిఓలను నియమించే ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిమళ సింగ్, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖాజాన్ సింగ్ సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ర్యాండమైజేషన్ నిర్వహించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో ఆన్ లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేపట్టారు. బాపట్ల జిల్లాలోని 1,510 పోలింగ్ కేంద్రాలకు 120 శాతం పోలింగ్ సిబ్బందిని నియమించే ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ప్రారంభించారు. 12వ తేదీన సంబంధిత పోలింగ్ సిబ్బందికి నియామక పత్రాలను డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్ ఐ సి అధికారి సాగర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, పాల్గొన్నారు.

# కోనా దళంతో హోరెత్తిన బాపట్ల!!

(మొదటి పేజీ తరువాయి)

కాలనీల్లో సెంటున్నర స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో దేశం మొత్తం ఎక్కడా లేని విధంగా వాలంటరి వ్యవస్థతో ఎంతో ధైర్యంగా ఎదురుకోవడం జరిగిందన్నారు. నాయకులు అని చెప్పుకునే వారంతా కరోనా సమయంలో ముఖం పై ముసుగు వేసుకొని ఇంట్లో కూర్చున్న సమయంలో తను ఎంతో ధైర్యంగా ప్రాణాలను లెక్క చేయకుండా ఊరూరా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

**విజయం సాధించాక బాపట్లకు చేయబోయే పనులు ఇవే...**

రాబోయే 5 సంవత్సరాల్లో బాపట్ల ను టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా బాపట్ల పట్టణాన్ని టెంపుల్ టౌన్ గా అభివృద్ధి చేసి తీరుతామన్నారు. బాపట్ల యువతకు మెండుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభ్యమయ్యే ఒక బంగారు బాపట్ల జిల్లాగా అభివృద్ధి చేస్తానన్నారు. బాపట్ల ప్రజలు తమ కాలర్ ఎగరేసుకొని ఇది మా బాపట్ల అని గర్వంగా చెప్పుకునే స్థాయికి బాపట్ల ను తీసుకువస్తానన్నారు. 2026 నాటికి బాపట్ల లోని మెడికల్ కళాశాల ను పూర్తి చేసి ప్రారంభిస్తానన్నారు. ఇవన్ని మన కోసం మాత్రమే కాకుండా మన ముందు తరాల భవిష్యత్తు కోసం బాపట్ల ను అభివృద్ధి చేసుకుందాం అన్నారు. పథ బాపట్ల, వెలిసిపోయిన బాపట్ల గా ఉన్న మన నియోజకవర్గం బంగారు బాపట్ల గా తీర్చి దిద్దుకున్నామన్నారు. రానున్న కాలంలో బాపట్ల కు అనేక ప్రవేటు సంస్థలు తీసుకురావడంతో పాటు పాడి పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కేంద్రంగా తీర్చి దిద్దుకున్దామన్నారు. గతం లో సంక్రాతి కాలంలో తాను ప్రకటించిన విధంగా బాపట్ల కు విమానాశ్రయాన్ని తీసుకురావడం జరుగుతుందన్నారు. టూరిజం మ్యాప్ లో బాపట్ల కు ఒక ప్రత్యేక స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. బాపట్ల లో వైద్య స్థితిగతులను మెరుగు పరిచే విధంగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ వైద్యశాలను మరింత అభివృద్ధి చేయడంతో పాటు ప్రైవేట్ ఆసుపత్రులను కూడా బాపట్ల కు తీసుకువస్తానన్నారు. ప్రజల అవసరార్ధం 100 ఎకరాల మంచినీటి చెరువును అదనంగా అందించనున్నామన్నారు. రాబోయే 30 సంవత్సరాలు బాపట్ల ప్రజలకు ఎటువంటి మంచినీటి సమస్య లేకుండా తీర్చి దిద్దే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటికే 50 కోట్ల రూపాయలు సాంక్షన్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా బాపట్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా బాపట్ల ప్రజలకు ఎంతో నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతుందన్నారు. డ్రైనేజి సమస్యలు, దోమల సమస్యలు, రోడ్ల విస్తరణ సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుదామన్నారు. ఎప్పుడైతే శ్రీ క్షీర భావన్నారాయన స్వామి గోపురాన్ని నిర్మించుకున్న దగ్గర నుండి బాపట్ల అభివృద్ధిలో దూసుకుపోయి బంగారు బాపట్ల గా తీర్చిదిద్దుకుందన్నారు. కాబట్టి మరొక్కసారి ప్రజలంతా బాపట్ల అభివృద్ధికి సహకరిస్తూ తనను గెలిపించాలని కోరారు.

# ముగిసిన ఏలూరి ఎన్నికల ప్రచారం



రాయల్ జర్నలిజం ( పర్చూరు ) మే 11 : మార్టూరు మండలం ఇసుక దర్శి ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ప్రజా కూటమి పర్చూరు నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఏలూరి తన నియోజకవర్గ ఓటర్ల ఉద్దేశించి మాట్లాడారు నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలోని ప్రజల స్పందనను చూస్తే ఎప్పుడెప్పుడు ఎన్నికల తేదీ వస్తుందా ఓటు వేసి ఎంత తొందరగా ఈ అవినీతి వైసిపి ప్రభుత్వాన్ని వదిలించుకుందామా అని ఓటర్లలో ఉత్సాహాన్ని చూస్తే అనిపిస్తుంది అని అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో ని ఓటర్లందరూ తమ ఓటుతో అవినీతి అహంకార వైకాపాను తరిమికొట్టాలని కోరారు గత ఐదు సంవత్సరాలలో ఈ వైసీపీ ప్రభుత్వం మన బ్రతుకుల్ని బీదవారిచ్చిందని ఇలాంటి ప్రభుత్వాన్ని త్వరగా ఇంటికి పంపించాలని ఆత్రుతతో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు ఓటర్లందరూ మీ అమూల్యమైన ఓటు హక్కుతో వైసిపి విముక్తి ఆంధ్ర ప్రదేశ్ ని సాధించాలని కోరారు ఓటర్లను అవతలవారు ప్రలోభాలకు గురి చేస్తారని భయ పెడతారని ఆయన అన్నారు అట్టి ప్రలోభాలకు గురికావద్దని ఓటర్లందరినీ కోరారు. ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లుకు పోలింగ్ బూత్ల వద్ద ఎండ తీవ్రత కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. పర్చూరు నియోజకవర్గంలోని ఓటర్లందరూ బిజెపి జనసేన తెలుగుదేశం ప్రజా కూటమి బలపరిచిన శాసనసభ అభ్యర్థిని నేను మీ ఏలూరి సాంబశివరావు కి అలాగే బాపట్ల పార్లమెంటు లోక్సభ అభ్యర్థి అయిన కృష్ణ ప్రసాద్ కి బ్యాలెట్ బాక్స్ పైన ఉండే ఒకటో నెంబరు తెలుగుదేశం పార్టీ సైకిలు గుర్తు పై ఓటు వేసి ప్రజా కూటమిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఏపీలోని ఈ జిల్లాల్లో మూడు రోజుల పాటు కుమ్మేయనున్న భారీ వర్షాలు

అమరావతి : ఉపరితల ద్రోణి ప్రభావంతో ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఓ మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. ఉత్తరాంధ్ర, కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడ్డాయి. కొన్నిచోట్ల వడగండ్ల వాన కురిసింది. మొన్నటి వరకూ ఎండతో విలవిల్లాడిన ఏపీ ప్రజలకు ఈ వర్షాలు ఊరట కలిగించాయి. రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో కొన్నిచోట్ల వడగండ్లు పడ్డాయి. ఈ రెండు జిల్లాల్లో ఎండిపోయిన చెరువులు, కుంటలు ఇప్పుడిప్పుడే జలకళను సైతం సంతరంచుకుంటోన్నాయి. ఇదే పరిస్థితి మరో రెండు రోజుల పాటు కొనసాగే అవకాశాలు లేకపోలేదు. వచ్చే మూడు రోజుల పాటు అంటే ఈ నెల 14వ తేదీ వరకు ఓ మోస్తరు నుంచి భారీ వర్షలు కురిపే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా అన్ని జిల్లాల్లో వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ, ఏపీ ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ సంస్థలు తెలియజేశాయి. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్నూలు, అనంతపురం, అన్నమయ్య రాయచోటి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిస్తాయి. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ సూచించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని అన్నారు.

# విశాఖపట్నంపై వరాల జల్లు కురిపించిన నరేంద్రమోడీ



అమరావతి : వేసవికాలంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈస్ట్ కోస్ట్ రైల్వే ప్రత్యేక రైళ్లు నడుపుతోంది. పుణె టు భువనేశ్వర్, భువనేశ్వర్ టు పుణె, సిఎస్ఎంటి ముంబయి టు భువనేశ్వర్, భువనేశ్వర్ టు సిఎస్ఎంటి ముంబయి మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. ఈ విషయాన్ని ఈస్ట్ కోస్ట్ రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. సందీప్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ రైల్వే వ్యవస్థకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, దేశవ్యాప్తంగా అన్ని స్టేషన్లను ఆధునికీకరించడంతోపాటు రైళ్లల్లో అత్యాధునిక సదుపాయాలు కల్పిస్తున్నారని చెప్పారు. పుణె టు భువనేశ్వర్ వేసవి ప్రత్యేక రైలు శనివారం ఉదయం 11.30 గంటలకు పూణెలో బయలు దేరి తర్వాతరోజు ఉదయం 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. అక్కడినుంచి బయలుదేరి 16.45 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. అలాగే భువనేశ్వర్ టు పూణె వేసవి ప్రత్యేక రైలు ఈనెల 1 ఆదివారం 21.25 గంటలకు భువనేశ్వర్లో బయలుదేరుతుంది. మంగళవారం ఉదయం 5.30 గంటలకు పుణె చేరుకుంటుంది. ముంబయి-భువనేశ్వర్ ప్రత్యేక రైలు 11వ తేదీ శనివారం 11.05 గంటలకు బయలుదేరి సోమవారం రాత్రి 1.45 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు 13వ తేదీ సోమవారం రాత్రి 11.00 గంటలకు భువనేశ్వర్ లో బయలుదేరి బుధవారం మధ్యాహ్నం 12.15 గంటలకు ముంబయి చేరుకుంటుంది. విశాఖపట్నం టు చెన్నై ఎగ్మోర్ వేసవి ప్రత్యేక రైలు ఈనెల 13 నుంచి జూన్ 24 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 17.35 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరుతుంది. మంగళవారం ఉదయం 8.45 గంటలకు చెన్నై ఎగ్మోర్ చేరుకుంటుంది. మొత్తం 6 ట్రిప్పులు తిరుగుతుంది. తిరుగు ప్రయాణంలో చెన్నైఎగ్మోర్ టు విశాఖపట్నం వేసవి ప్రత్యేకరైలు ఈనెల 14 నుంచి జూన్ 25 వరకు ప్రతి మంగళవారం ఉదయం 10.30 గంటలకు చెన్నై ఎగ్మోర్ నుంచి బయలుదేరి బుధవారం అర్ధరాత్రి 1.00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విశాఖపట్నం రైల్వే డివిజన్ జనరల్ మేనేజర్ కోరారు. ప్రత్యేక రైళ్లను ఆలస్యంగా నడపడంలేదని, అనుకున్న సమయానికి గమ్యస్థానాలకు చేరుకుంటున్నాయని వెల్లడించారు.

# రెండు రోజుల్లో లెక్క మార్చేసిన జగన్...!



అమరావతి : ఏపీ ఎన్నికల్లో అసలైన సమరం మొదలైంది. లెక్కలు తేల్చే సమయం ఆసన్నమైంది. ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లుగా తలబడుతున్నాయి. ఎవరి అంచనాల్లో వారు నిమగ్నమయ్యారు. గెలుపు పైన ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ జగన్ లెక్క వేరుగా ఉంది. విజయం అక్కడే డిసైడ్ కానుంది. పోల్ మేనేజ్ మెంట్ లో ఎవరిది పై చేయి. మొత్తంగా ఈ 48 గంటలే పోలింగ్ సీన్ మార్చేస్తుందా. చివరి నిమిషంలో ఎన్నికలవేళ ఏపీలో ఏం జరుగుతుంది.

**హెూరా హెూరీ పోరు :** ఏపీలో ఎన్నికల సమరంలో అసలైన యుద్ధం ఆరంభమైంది. నేటితో ఎన్నికల ప్రచారం ముగియనుంది. మరికొద్ది గంటల్లో పోలింగ్ ఘట్టం ప్రారంభం కానుంది. ఈ సమయంలోనే అటు జగన్, ఇటు చంద్రబాబు తమ రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ప్రత్యర్థుల బలమైన నియోజకవర్గాల పైన గురిపెట్టారు. ఎలాగైనా మెజార్టీ సీట్లు గెలిపే లక్ష్యంగా కేడర్ కు దిశా నిర్దేశం చేస్తున్నారు. పోలింగ్ కు ముందు పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు చివరి ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. ముఖ్యమంత్రి జగన్ ఈ ఎన్నికల్లో గెలుపు కోసం తొలి నుంచి వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఎమ్మెల్యేల మార్పు దగ్గర నుంచి సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్థులను ఖరారు చేశారు.

**మారుతున్న లెక్కలు :** ఇప్పుడు ఎన్నికల్లో పూర్తిగా సామాజిక కోణంలోనే యుద్ధం జరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ప్రధానంగా జగన్ రాయలసీమలో పట్టు నిరూపించుకునేందుకు పక్కా ప్లాన్ తో ముందుకు వెళ్తున్నారు. 81 నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చిన జగన్ రాయలసీమలో కీలక మార్పులు చేశారు. 52 నియోజకవర్గాల్లో 2019లో టిడిపిని కేవలం మూడు సీట్లకే పరిమితం చేసిన జగన్.. ఈసారి ఎన్నికల్లోను అదే పట్టు కొనసాగించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అటు టిడిపి సైతం తమ పూర్వ వైభవం కోసం ప్రయత్నాలు చేస్తుంది. రెండు జిల్లాల్లో రెండు పార్టీల మధ్య పోటాపోటీగా ఎన్నికల యుద్ధం సాగుతున్నట్లు గ్రౌండ్ రిపోర్ట్ స్పష్టం చేస్తుంది. జగన్ రాయలసీమ జిల్లాల్లో ఈ సారి కొత్త వ్యూహంతో అడుగులు వేశారు.

**కలిసొచ్చేదెవరికి :** సీనియర్ నేతలకు జగన్ బాధ్యతలు అప్పగించారు. కూటమి పార్టీల మధ్య ఓట్ల బదిలీ సీమ జిల్లాలో కీలకంగా మారుతుంది. దీంతో ప్రత్యర్థి పార్టీల బలహీనతలను తనకు అవకాశం గా మల్చుకుంటున్నారు. రాయలసీమలోని 52 స్థానాల్లో మెజార్టీ సీట్లు దక్కించుకోవడం ద్వారా అధికారానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ కు చేరువ కావాలనేది జగన్ లక్ష్యం. అందులో భాగంగానే చివరి రెండు రోజుల్లో తన వ్యూహం మార్చారు. పార్టీ ముఖ్యులకు కీలక దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి సమాచారంతో అవసరమైన సూచనలు అందించారు. ఇక్కడ పోల్ మేనేజ్మెంట్ కీలకంగా మారుతుంది. స్పష్టమైన లక్ష్యాన్ని జగన్ నిర్దేశించారు. ఆ లక్ష్యం వైసిపి నేతలు చేరుకుంటే విజయం సులభం అవుతుందనేది అంచనా. దీంతో రాయలసీమ నాలుగు జిల్లాల్లో పోలింగ్.. వైసిపి గెలిచే సీట్ల సంఖ్య పైన ఆసక్తి కొనసాగుతుంది.

# భారత్‌కు తిరిగొచ్చిన మాల్దీవుల్లో నివసిస్తున్న సైనికులు

న్యూఢిల్లీ : మాల్దీవుల్లో నివసిస్తున్న భారత సైనికులంతా ఇప్పుడు స్వదేశానికి చేరుకున్నారు. మాల్దీవుల నుంచి భారత్ తన సైనికులందరినీ ఉపసంహరించుకున్నట్లు మాల్దీవుల ప్రభుత్వం ప్రకటించింది. అయితే, అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు మే 10వ తేదీలోగా దేశం నుంచి భారత సైనికులందరినీ వెళ్లిపోవాలని గడువు విధించారు. నిన్నటితో( మే10) ఈ గడువు ముగిసింది. ఇక, ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంపై ఇరు దేశాల విదేశాంగ మంత్రులు న్యూఢిల్లీలో చర్చలు జరుపుతున్న తరుణంలో ఈ బలగాల ఉపసంహరణ జరిగింది. కాగా, మాల్దీవులలో మోహరించిన చివరి బ్యాచ్ భారత సైనికులను వెనక్కి పంపినట్లు మాల్దీవుల అధ్యక్ష కార్యాలయ ప్రధాన ప్రతినిధి హీనా వలీద్ తెలిపారు. అయితే, భారత సైనికుల సంఖ్యపై ఖచ్చితమైన సమాచారం ఇవ్వలేదు. ఎం తమంది సైనికులు తిరిగి వెళ్లిపోయారనేది తర్వాత తెలియజేస్తామని వలీద్ చెప్పుకొచ్చింది. భారతదేశం బహుమతిగా ఇచ్చిన రెండు హెలికాప్టర్లు, డోర్నియర్ విమానాలను నిర్వహిం చడానికి మాల్దీవుల లో భారతీయ సైనిక సిబ్బందిని నియమించారు. అయితే, తొలి విడతలో 51 మంది సైనికులను భారత్‌కు పంపినట్లు మాల్దీవుల ప్రభుత్వం గతంలో ప్రకటించింది. అయితే, అధికారిక పత్రాలను ఉటంకిస్తూ మాల్దీవుల్లో 89 మంది భారతీయ సైనికులు ఉన్నట్లు మాల్దీవులు తెలియజేసింది. దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గురువారం నాడు విలేకరుల తో మాట్లాడుతూ.. మొదటి, రెండవ బ్యాచ్ భారతీయ సైనిక సిబ్బంది తిరిగి వచ్చారన్నారు. ఇప్పుడు మూడు భారతీయ విమానయాన ప్లాట్‌ఫారమ్‌లను, సాంకేతిక సిబ్బందిని కూడా వెనక్కి తిరిగి వచ్చా రని పేర్కొన్నారు.

# తేలిన ఏపీ పోస్టల్ బ్యాలెట్స్ లెక్క - రికార్డే !



అమరావతి : ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను పెద్ద ఎత్తున ఉపయోగించుకున్నారు. ఎన్నికల విధులో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు 4,44,216 మరియు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,44,218 పోస్టల్ బ్యాలెట్ పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5 న ప్రారంభమై 9న ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన 9 వ తేదీన న పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధిక మొత్తంలో 22,650 పోస్టల్ బ్యాలెట్ నెల్లూరు నియోజక వర్గంలో పోల్ అవ్వగా, అత్యల్పంగా 14,526 ఓట్లు అమలాపురం (ఎస్సీ) నియోజక వర్గంలో పోల్ అయ్యాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వినియోగించుకున్న ఇద్దరు ఓటర్లు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయలేదు. ఏపీలో మొత్తం దాదాపు 13 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో దాదాపు 5 లక్షల మంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఇందులో 4 లక్షల 30 వేల మంది పోస్టల్ బ్యాలెట్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో లక్షా 5 వేల మంది టీచర్లే ఉన్నారు.. 40 వేల మంది పోలీసులు ఉన్నారు. 2019 ఎన్నికల్లో పోస్టల్ బ్యాలేట్ ఉపయోగించుకున్న వారు 2 లక్షల 38 వేల మంది మాత్రమే.. కానీ ఈ నంబర్ ఇప్పుడు డబుల్ అయ్యింది. ప్రభుత్వంపై ఉద్యోగులకు పాజిటివ్ ఇమేజ్ ఉంటే ఓటు వేయడానికి ఆసక్తి చూపించరు కానీ వ్యతిరేకత ఉంటేనే ఓటు రూపంలో చూపిస్తారన్న చర్చ జరుగుతుంది. గతంలో లేనట్టుగా ఈసారి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎక్కువగా ఆసక్తి చూపించారు. ఓటింగ్ తమకు అనుకూలమంటే.. తమకని అటు కూటమి, ఇటు వైసీపీ నేతుల చెప్పుకుంటున్నారు. పార్టీల నేతలు వీరిని కూడా ప్రలోభాలకు గురి చేయాలనుకున్నారు. కొన్ని చోట్ల 5 వేలు.. మరికొన్ని చోట్ల 3 వేలు అంటూ బేరసారాలు నడిచాయి. కొందరికి ఎన్వలప్తో మరికొందరికి యూపీఐ ద్వారా పేమెంట్స్ అందినట్టు ఆరోపణలు వినిపించాయి. అయితే ఈసీ దీనిపై ఫోకస్ చేసింది.. కొందరు ఉద్యోగులపై చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించింది. దాంతో ప్రలోభాలు చాలా వరకు తగ్గిపోయినట్లుగా భావిస్తున్నారు.

# రఫాపై భీకర దాడులు



రఫా: అంతర్జాతీయ సమాజం అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ దక్షిణ గాజా నగరమైన రఫాపై ఇజ్రాయిల్ దాడులను మరింత ముమ్మరం చేసింది. నివాస ప్రాంతాలను, ప్రభుత్వ భవనాలను లక్ష్యంగా చేసుకుని బాంబులు, ఫిరంగులు, డ్రోన్లతో దాడి చేస్తోంది. ఇప్పటికే లక్ష మందికిపైగా ప్రజలు రఫా నగరాన్ని వీడి ఇతర ప్రాంతాలకు పారిపోయారు. ఈ వారం ఆరంభంలో రఫాపై దాడికి దిగిన ఇజ్రాయిల్ సైన్యం మొదట హమాస్ స్థావరాలకే వీటిని పరిమితం చేస్తామని చెప్పింది. దానికి భిన్నంగా ఇప్పుడు సరిహద్దు మార్గాలను పూర్తిగా మూసివేసి, రఫా తూర్పు ప్రాంతాన్ని యుద్ధ ట్యాంకులతో ముట్టడించి గత రెండు రోజులుగా ఇజ్రాయిల్ దాడుల్లో 109 మంది చనిపోయారు. ఉత్తర గాజా నుంచి హమాస్ ఇజ్రాయిల్ దళాలపై గురువారం రాకెట్లతో దాడిచేసినట్లు ఎఎఫ్‌పి వార్తా సంస్థ తెలిపింది. రఫా నుంచి ఇజ్రాయిల్ బలవంతంగా తరిమేసిన లక్షా పదివేల మంది శరణార్థులు సెంట్రల్ గాజాలోని దీర్ అల్లాలామ్‌కు చేరుకున్నారు. ఈజిప్టుకి, గాజాకు మధ్య సరిహద్దు మార్గమైన రఫా బోర్డర్ క్రాసింగ్, ఇజ్రాయిల్‌కి, గాజాకు మధ్య వున్న కరెమ్ అబూ సలేం క్రాసింగ్‌ను ఇజ్రాయిల్ సైన్యం పూర్తిగా దిగ్బంధించింది. దీంతో ఆహారం, ఇంధనం, మందులను తీసుకుని వస్తున్న 400 ట్రక్కులు సరిహద్దుకు ఆవల ఈజిప్టువైపు నిలిచిపోయాయి. గాజాలో ప్రజల ఆకలి తీర్చేందుకు రోజుకు కనీసం 500 ట్రక్కుల ఆహారం, మందులు అవసరమవుతాయని ఐరాస సహాయక సంస్థ తెలిపింది. ఇజ్రాయిల్ చర్య మూలంగా రఫాలోని 15 లక్షల మంది ఆకలి రక్కసి కోరల్లో చిక్కుకునే ప్రమాదం ముంచుకొస్తోంది. . ప్రస్తుతానికి రఫాలో మూడు రోజులకు సరిపడా ఇంధనం, ఆహార నిల్వలు మాత్రమే మిగిలి ఉన్నాయని ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అది పెను మానవ విపత్తుకు దారి తీస్తుందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. మందుల సరఫరా ఆగిపోవడం వల్ల ఆసుపత్రులు మూత పడతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ ) హెచ్చరించింది. పౌరుల నివాస ప్రాంతాల జోలికి వెళితే ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరా నిలిపేస్తామని బైడెన్ ప్రభుత్వం చేసిన ప్రకటన మాటలకే పరిమితమైంది. అమెరికా గీసిన గీతను నెతన్యాహు తాజా చర్య ద్వారా బాహాటంగా అతిక్రమించారు. అమెరికా ఆయుధాలు నిలిపేసినా గోటితో పోరాడతామని ఇజ్రాయిల్ నేత హూంకరించాడు. ఆ వెంటనే బైడెన్ ఇజ్రాయిల్ భద్రతకు తన ప్రభుత్వం మద్దతు కొనసాగుతుందని చెప్పారు. సంపూర్ణ విజయం సాధించేందుకే రఫాపై దాడి చేస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా మాజీ అధ్యక్షుడు, పచ్చి వదరుబోతు డొనాల్డ్ ట్రంప్ హమాస్‌తో బైడెన్ చేతులు కలిపాడని విమర్శించారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ తదితర యూరపు దేశాలు ఇజ్రాయిల్ చర్యపై సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయి. గాజాలో ఊచకోతకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు యూనివర్సిటీ ఎండోమెంటు ట్రస్టు నిధుల మళ్లింపు ఆపాలని, ఇజ్రాయిల్ దురాక్రమణను అడ్డుకోవాలని కోరుతూ అమెరికా, యూరపు దేశాల్లో యూనివర్సిటీ విద్యార్థుల నిరసనలు ఉవ్వెత్తున ఎగసిపడుతుండడంతో ఆ దేశాల్లోని ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతోంది. ఇదిలా వుండగా పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించే అంశంపై చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం గురువారం తిరిగి ప్రారంభమైంది. 194 వ దేశంగా పాలస్తీనాను గుర్తించాలని భద్రతా మండలిని కోరుతూ అరబ్ గ్రూపు దేశాలు ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి.

# పాలస్తీనాను సభ్యదేశంగా గుర్తించాలనే ప్రతిపాదనకు భారత మద్దతు



న్యూఢిల్లీ : పాలస్తీనాను సభ్యదేశంగా చేయాలనే ప్రతిపాదనకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారత్ మద్దతు తెలిపింది. పాలస్తీనాకు మద్దతుగా ఓటేసింది. ఐక్యరాజ్యసమితిలో అరబ్ దేశాల సమూహం సమర్పించిన తీర్మానంలో పాలస్తీనా సభ్యత్వానికి పూర్తి అర్హత కలిగి ఉందని పేర్కొంది. కాబట్టి దానిని సభ్యుడిగా చేర్చాలని జనరల్ అసెంబ్లీ మరోసారి సిఫార్సు చేసింది. జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానంపై భద్రతా మండలి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 193 మంది సభ్యులతో కూడిన జనరల్ అసెంబ్లీలో మొత్తం 143 మంది సభ్యులు తీర్మానానికి మద్దతుగా ఓటు వేయగా, తొమ్మిది మంది సభ్యులు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. 25 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు. పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ తీర్మానం ఆమోదించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాలస్తీనాను ఐక్యరాజ్యసమితిలో సభ్యదేశంగా చేయాలని భద్రతా మండలిని అభ్యర్థించారు. అఖండ మెజారిటీతో తీర్మానం ఆమోదం పొందడంతో సర్వసభ్య సభ ఆడిటోరియం చాలాసేపు కరతాళ ధ్వనులతో మారుమోగింది. ఆమోదించిన తీర్మానంలో, పాలస్తీనాను సభ్యదేశంగా చేయాలనే నిర్ణయాన్ని సానుకూల దృక్పథంతో పునఃపరిశీలించాలని భద్రతా మండలిని కోరింది. గతంలో ఈ తీర్మానాన్ని భద్రతా మండలి తిరస్కరించింది. అరబ్ దేశాలతో పాటు పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌ను గుర్తించిన మొదటి దేశం భారత్ కాగా.. పాలస్తీనా ప్రతినిధి కార్యాలయం 1996లో న్యూఢిల్లీలో ప్రారంభించారు. భారత్ పాలస్తీనాకు మద్దతు తెలపడంపై ఆదేశం సంతోషం వ్యక్తం చేసింది.

# ఏపీ రాజకీయాల్లో మహేష్ బాబు కామెంట్స్ వైరల్

అమరావతి : ఏపీ రాజకీయాలు తుది అంకానికి చేరుకున్నాయి. ప్రచారానికి చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీలన్నీ కూడా జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. అభ్యర్థుల గెలుపు కోసం పార్టీల అధినేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.అభ్యర్థుల గెలుపు కోసం పార్టీల అధినేతలు గట్టిగానే శ్రమిస్తున్నారు. మరోసారి అధికారమే లక్ష్యంగా వైసీపీ అధినేత పావులు కదుపుతున్నారు. జగన్‌ను గద్దె దించడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన , బీజేపీ పార్టీలు జత కట్టాయి. అధికారంపై ఇరు వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలా ఉంటే ఏపీ రాజకీయాల్లో సినిమా వారి హంగామా కూడా అధికంగానే కనిపిస్తోంది.పవన్ కల్యాణ్ గెలుపు కోసం జబర్దస్త్ నటులు సైతం రంగంలోకి దిగారు. మెగా హీరో వరుణ్ తేజ్, వైష్ణవ్ తేజ్ ,నాగబాబు ,ఆయన భార్య ప్రచారం నిర్వహిస్తున్నారు.పిఠాపురంలో టీడీపీ నేతలతో కలిసి పవన్ కల్యాణ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి బరిలోకి దిగుతున్న సంగతి తెలిసిందే. ఇక సినిమా డైలాగులు కూడా గట్టిగానే పేలుతున్నాయి.తాజాగా మహేష్ బాబుకు సంబంధించిన డైలాగులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# జగన్ ట్రాప్‌లో చంద్రబాబు, పవన్ - కీలక మలుపు..!



అమరావతి : ఏపీ ఎన్నికల్లో అసలైన ఘట్టం మొదలైంది. ఈరోజుతో ప్రచారం ముగియున్నది. పోలింగ్ ముందు ప్రతి నిమిషం సద్వినియోగం చేసుకునేందుకు పార్టీలు పోటీ పడుతున్నాయి. అభ్యర్థులు పూర్తిగా పోల్ మేనేజ్మెంట్ పైనే ఫోకస్ చేశారు. ఎన్నికల్లో జగన్ ఆడుతున్న పొలిటికల్ గేమ్ కీలకంగా మారుతుంది. అనూహ్యంగా చివరి నిమిషంలో జగన్ వేసిన స్కెచ్ లో కూటమి నేతలు చిక్కుకున్నట్లు కనిపిస్తుంది. దీంతో, చివరి నిమిషంలో లెక్కలు మారుతున్నాయి.

**కొత్త వ్యూహాలతో :** ఎన్నికల్లో గెలుపు కోసం జగన్ చాలాకాలంగా వ్యూహాలు రచిస్తున్నారు. ఏకంగా 81 మంది సెట్టింగ్ ఎమ్మెల్యేలను మార్పు చేశారు. సామాజిక సమీకరణాల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేశారు. ఇతర పార్టీలకంటే ముందుగానే ప్రచార బరిలోకి దించారు. వై నాట్ 175 అంటూ విశ్వాసం పెంచే ప్రయత్నం చేశారు. తాను అందించిన సంక్షేమం, అమలు చేసిన సామాజిక న్యాయం కలిసి వస్తాయని నమ్మకంతో ఉన్నారు. జగన్ చేసిన సోషల్ ఇంజనీరింగ్ తో చంద్రబాబు సైతం కొన్నిచోట్ల స్థానిక సమీకరణల ఆధారంగా అభ్యర్థులను మార్పు చేసుకోవలసి వచ్చింది. జగన్ తన తుది జాబితా ప్రకటించిన తర్వాత అభ్యర్థుల్లో మార్పు చేయలేదు. చంద్రబాబు ప్రకటించిన అభ్యర్థులను మార్పులు చేర్పులు కొనసాగించారు.

**మారుతున్న సమీకరణాలు :** ఇప్పుడు కూటమిలో ఓట్ల బదిలీ ప్రధాన సమస్యగా కనిపిస్తుంది. జనసేన నుంచి పోటీ చేస్తున్న పలువురు అభ్యర్థులు తొలిసారి బరిలో నిలిచిన వారు కావడంతో పోల్ మేనేజ్మెంట్ ప్రధాన అంశంగా మారుతుంది. స్థానికంగా ఉన్న టిడిపి సీనియర్లు వారికి ఈ చివరి నిమిషంలో ఎంతవరకు తోడ్పాటు అందిస్తారు అనేది ప్రధాన అంశంగా కనిపిస్తుంది. మూడు పార్టీల కూటమిగా పోటీ చేస్తున్నా పరస్పర సహకారం.. ఓట్ల బదిలీ అనుకున్న విధంగా అమలు కాకుంటే నష్టం తప్పదనే అభిప్రాయాలు ఉన్నాయి. వైసిపి ఈ వ్యవహారంలో ముందునుంచి పక్కా ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతుంది. ఇక ఎన్నికల్లో కీలకమైన సంక్షేమ ఓట్ బ్యాంకు విషయంలో జగన్ తన మార్కు రాజకీయం ప్రదర్శించారు.

**జగన్ మార్క్ రాజకీయం :** పెన్షన్ల పంపిణీ వ్యవహారం నుంచి వాలంటీలను తప్పించడం జగన్ పూర్తిగా అనుకూలంగా మలుచుకున్నారు. రెండు నెలలపాటు పెన్షనర్లు ఇబ్బంది పడటానికి కారణం చంద్రబాబు ఆయన టీమ్ అంటూ ప్రచారం చేయడంలో సక్సెస్ అయ్యారు. ఈ నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు చంద్రబాబు వాలంటీర్లకు వేతనాలు.. ఇంటి వద్దకే పెన్షన్ వంటి హామీలు ఇవ్వాల్సి వచ్చింది. అదేవిధంగా తాజాగా డిప్యూటీ పథకాల నగదు బదిలీ ఆగటానికి కారణం చంద్రబాబు చేసిన కుట్ర అంటూ జగన్ సభల్లో ప్రచారం చేస్తున్నారు. ఐదేళ్లకాలంగా తాను పథకాలు అమలు చేస్తున్నానని.. చంద్రబాబు చేసిన ఫిర్యాదులు కారణంగానే ప్రస్తుతం రావలసినవి ఆలస్యం అవుతున్నాయని చెప్పుకొస్తున్నారు. ఈ ప్రచారం లబ్ధిదారుల పైన ప్రభావం చూపుతుంది. దీంతో జగన్ అనుకున్నట్లుగా సంక్షేమ ఓట్ బ్యాంక్ ఎన్నికల్లో డిసైడింగ్ ఫ్యాక్టర్ కాబోతోంది. ఈ ఓట్ బ్యాంక్ పూర్తిగా తనకు అనుకూలంగా ఉంటుందనేది జగన్ నమ్మకం. అదే జరిగితే జగన్ కు మరోసారి అధికారం ఖాయమని వైసిపి నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# యూజీసీ- నెట్ జూన్ 2024 దరఖాస్తు గడువు పొడిగింపు..





అమరావతి : యూజీసీ- నెట్ జూన్ 2024 దరఖాస్తు గడువును పొడిగించారు. ఈ మేరకు యూజీసీ నెట్ పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.యూజీసీ - నెట్ జూన్ 2024 అప్లయ్ చేసుకునేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువును మే 15వ తేదీ వరకు పొడిగించినట్లు యూజీసీ చైర్మన్ తెలిపారు. కావున, ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు యూజీసీ అధికారిక వెబ్సైట్ ugcnet.nta.ac.in ద్వారా దరఖాస్తు చేసుకోగలరు.జూనియర్ రిసెర్చి ఫెలోషిప్ అవార్డు, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు, పీహెచ్‌డీ ప్రవేశాలకు ఈ పరీక్షను నిర్వహిస్తారు. యూజీసి నెట్ 2024 పరీక్ష జూన్ 18న నిర్వహించనున్నారు. ఈ పరీక్షను ఏటా రెండు సార్లు నిర్వహిస్తారు. మొత్తం 83 సబ్జెక్టులకు ఈ పరీక్ష ఉంటుంది. పరీక్ష వ్యవధి 180 నిమిషాలు (3 గంటలు). పరీక్షను ఓఎంఆర్ (పెన్ అండ్ పేపర్) విధానంలో నిర్వహించనున్నారు. యూజీసి నెట్ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్ తరహా, మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. రెండు పేపర్స్ మధ్య ఎలాంటి బ్రేక్ ఉండదు.ఎన్‌టిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ) నిర్వహించే యూజీసీ - నెట్ జూన్ 2024 ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 15, 2024 తో ముగుస్తుంది. రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులు మే 16, 2024 రాత్రి 11:59 గంటల వరకు క్రెడిట్ కార్డు/ డెబిట్ కార్డు/ నెట్ బ్యాంకింగ్/ యూపీఐ ద్వారా దరఖాస్తు రుసుమును చెల్లించవచ్చు. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలనుకున్న అభ్యర్థులు 55% మార్కులతో మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ఓబీసీ- ఎన్‌సీఎల్/ ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ థర్డ్ జెండర్ కేటగిరీ అభ్యర్థులకు 50% మార్కులు అవసరం.

**వయసు :** అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి ఉండదు. జేఆర్ఎఫ్‌కు 01.06.2024 నాటికి 30 ఏళ్లు మించకుండా ఉండాలి.

**ఫీజు వివరాలు :** జనరల్/ అన్‌రిజర్వ్‌డ్ అభ్యర్థులయితే రూ.1150 చెల్లించాలి. జనరల్- ఈడబ్ల్యూఎస్/ ఓబీసీ- ఎన్‌సీఎల్ అభ్యర్థులయితే రూ.600 చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జెండర్‌లకు రూ.325గా నిర్ణయించారు.

# కవితపై కొత్తగా 200 పేజీల ఛార్జిషీట్: గోవాతో లింక్



హైదరాబాద్ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన భారత్ రాష్ట్ర సమితి శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత ఇబ్బందులు మరింత పెరిగాయి.ఒకవంక- బెయిల్ కోసం ఆమె ప్రయత్నాలు సాగిస్తోండగా.. మరోవంక కొత్త ఛార్జిషీట్ దాఖలైంది.ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆమెపై కొత్తగా ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇందులో కవిత పేరును చేర్చారు. ఇదే కేసుతో సంబంధం ఉన్న మరో నలుగురు- దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, ఛన్‌ప్రీత్ సింగ్, అరవింద్ సింగ్ పేర్లను కూడా ఈ ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం మనీలాండరింగ్ కేసులో మొత్తం మీద ఇది ఏడో ఛార్జిషీట్.ఢిల్లీ మద్యం పాలసీ మనీలాండరింగ్ కేసులో తొలిసారిగా మార్చి 15వ తేదీన అరెస్టయ్యారు కవిత. అప్పట్లో ఆమెపై ఈడీ అధికారులు ఛార్జిషీట్ నమోదు చేశారు. 60 రోజుల్లోపల నిందితులకు శిక్ష పడకపోతే మళ్లీ కొత్త ఛార్జిషీట్‌ను ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 15వ తేదీ నాటికి దీని కాల వ్యవధి ముగుస్తోన్నందున.. కొత్తగా ఛార్జిషీట్ పెట్టారు.ఇప్పటివరకు జరిగిన విచారణ వివరాలను ఇందులో పొందుపరిచారు. 2022 నాటి గోవా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున కవిత ప్రచార వ్యవహారాలు, దానికి అయ్యే ఖర్చును హ్యాండిల్ చేశారని ఈడీ అధికారులు తాజాగా తమ ఛార్జిషీట్‌లో పొందుపరిచారు. ఆ మొత్తం అంతా కూడా అక్రమంగా ఆర్జించిన డబ్బేనని తేల్చారు.ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణంలో పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు పాల్పడిన ఆరోపణలను ఎదుర్కొంటోన్నారు కవిత. 100 కోట్ల రూపాయల మొత్తాన్ని ఆమ్ ఆద్మీ పార్ట నాయకులకు చెల్లించినట్లు ఆమెపై ఫిర్యాదులు ఉన్నాయి. ఇప్పటికే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సీబీఐ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారు.ఈ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగుతున్నారు. తీహార్ జైలులో ఉంటూ విచారణను ఎదుర్కొంటోన్నారు. ఈడీ కేసులో ఈ నెల 14, సీబీఐ కేసులో ఈ నెల 20వ తేదీ వరకు ఆమె జ్యుడీషియల్ కస్టడీలో కొనసాగాల్సి ఉంది. బెయిల్ కోసం కవిత ప్రయత్నాలు సాగిస్తోన్నప్పటికీ.. అవి విజయవంతం కావట్లేదు. బెయిల్ ఇవ్వడానికి ఢిల్లీ రోస్ అవెన్యూ న్యాయస్థానం నిరాకరించింది.ఈ క్రమంలో బెయిల్ కోసం కవిత.. తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

# పోలీసు అధికారులతో ఎస్పి సమావేశం



అనకాపల్లి : పోలీస్ అధికారులతో ఎస్పీ కెవి.మురళీకృష్ణ శుక్రవారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా నిర్వహణకు, ఎన్నికలకు 72 గంటల ముందు పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లాకు వచ్చిన కేంద్ర పోలీసు బలగాల అధికారులు, డీఎస్పీలు, ఇతర అధికారులకు ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలు, చేపట్టవలసిన భద్రతా చర్యలను వివరించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ తెలియజేశారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాల అవసరం, మోహరింపు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అక్రమ మద్యం, డబ్బులు, ఇతర వస్తువులు కట్టడి, వాహనాల తనిఖీ, సెర్చ్ అండ్ సీజర్‌లు, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర భద్రత సంబంధిత అంశాల గురించి ఎస్పీ వివరించారు. ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ నుంచి పోలింగ్ స్టేషన్లకు చేరుకునే వరకు, ఓటింగ్ ముగిసిన తర్వాత పోలైన ఈవీఎంలను రిసెప్షన్ సెంటర్లకు చేరేవరకు కేంద్ర పోలీసు బలగాల ఎస్కార్ట్ పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, ఎస్‌బి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కెవి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ జిఆర్ఆర్.మోహన్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, ట్రైనీ ఐపీఎస్‌లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డెంగీ రాకను చెప్పే హిందూ మహాసముద్రం



దిల్లీ: హిందూ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతల్లో అసాధారణ పోకడల ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా డెంగీ మహమ్మారి విజృంభణలను ముందే అంచనా వేయవచ్చని తాజా పరిశోధన పేర్కొంది.కేసుల సంఖ్య, కాలక్రమంలో ఆ మహమ్మారి ఎలా రూపాంతరం చెందుతుంది వంటి వివరాలనూ తెలుసుకోవచ్చని తెలిపింది. చైనాలోని బీజింగ్ నార్మల్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేశారు. అసాధారణ ఉష్ణోగ్రతలనేవి 'వాతావరణ సూచికల'ని పరిశోధకులు తెలిపారు. ఇవి మహమ్మారి విజృంభణలపై ముందస్తు హెచ్చరికలను మెరుగుపరచడానికి, ప్రతిస్పందనలపై సమగ్ర ప్రణాళికలను రచించడానికి వీలు కల్పిస్తాయన్నారు.ప్రస్తుతం.. వాతావరణ సూచికలుగా పరిగణిస్తున్న అంశాల్లో వర్షపాతం, ఉష్ణోగ్రతలు వంటివి ఉన్నాయి. ఎల్‌నినో పోకడ కారణంగా సాగర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగితే.. ప్రపంచవ్యాప్తంగా దోమల సంఖ్య పెరిగి, వాటి బెడదపై ప్రభావం ఉంటుందని, తద్వారా డెంగీ వ్యాప్తి తీరు ప్రభావితమవుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ మహమ్మారి గురించి ముందే తెలుసుకొని, వాటిని ఎదుర్కోవడానికి సన్నద్ధం కావడం చాలా ప్రాంతాలకు ముఖ్యమని పేర్కొన్నారు. తాజా పరిశోధనలో భాగంగా.. 1990-2019 ఆగ్నేయాసియా, అమెరికా ఖండాల్లోని 46 దేశాల్లో ఏటా వెలుగు చూసిన డెంగీ కేసులను విశ్లేషించారు. అలాగే 2014-19 కాలానికి సంబంధించి 24 దేశాల్లోని నెలవారీ కేసులను పరిశీలించారు.మోడలింగ్ విధానం ద్వారా.. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పోకడలకు డెంగీ మహమ్మారి సమయంలో సీజనల్‌గా, ఏటా వెలుగుచూస్తున్న కేసులకు మధ్య సంబంధాన్ని పరిశీలించారు. ఉష్ణమండల హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఉపరితల ఉష్ణోగ్రతల్లో వైరుధ్యాలకు డెంగీ విజృంభణలకు మధ్య చాలా దగ్గర సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. "ఇండియన్ ఓషన్ బేసిన్ వైడ్ (ఐఓబీడబ్ల్యూ) అనే ఈ సూచికను తెరపైకి తెచ్చారు. ఉష్ణమండల హిందూ మహాసముద్ర ప్రాంతంలోని సాగర ఉపరితల ఉష్ణోగ్రతల ప్రాంతీయ సరాసరిని ఇది సూచిస్తుంది. ఉత్తరార్ధ, దక్షిణార్ధ గోళాల్లోని డెంగీ మహమ్మారులతో దీనికి దగ్గర సంబంధం ఉన్నట్లు గుర్తించాం" అని శాస్త్రవేత్తలు తెలిపారు.

# యూపీలో మారనున్న మరో నగరం పేరు..! సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక ప్రకటన



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో మరో నగరం పేరును కూడా మార్చాలని యోగి ఆదిత్యనాథ్ సర్కారు యోచిస్తోంది. దీనికి సంబంధించి ఆయన కీలక ప్రకటన చేశారు. నరేంద్ర మోదీ సర్కారు కేంద్రంలో మూడోసారి అధికారంలో వస్తే అక్బర్‌పూర్ నగరం పేరును మార్చేస్తామని ఆయన తెలిపారు.ఆ నగరం పేరును ఉచ్చరిస్తే చెడు రుచి వస్తోందని.. ఇవన్నీ మారిపోతాయని హామీ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత బానిసత్వ గుర్తులను చెరిపేసి, భారత సంస్కృతికి పెద్దపీట వేయాలన్న ప్రధాని మోదీ పిలుపు మేరకు దీనిపై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే.. అక్బర్‌పూర్ పేరు మార్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల వేళ మొఘల్ చక్రవర్తి అక్బర్ పేరిట ఉన్న అక్బర్‌పూర్ నగరం పేరును మారుస్తామని యోగీ ప్రకటించడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.అక్బర్‌పూర్‌తో పాటు అలీఘడ్, అజంఘడ్, షాజహాన్‌పూర్, ఘజియాబాద్,ఫిరోజాబాద్, ఫరూఖాబాద్, మొరదాబాద్ పేర్లను మార్చాలన్న డిమాండ్లను యోగి ఆదిత్యనాథ్ పరిశీలనలో ఉన్నాయి. 2017లో యూపీ సీఎంగా యోగి ఆదిత్యనాథ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం.. యూపీలోని పలు రోడ్లు, పార్కులు, భవంతులు, కూడళ్ల పేర్లను మార్చారు. వీటిలో చాలా వాటికి మాజీ ప్రధాని వాజ్‌పేయి పేరు పెట్టారు. ఒక్క లక్నోలోనే అటల్ బిహారి వాజ్‌పేయి రోడ్, అటల్ చౌరాహ, అటల్ బిహారి వాజ్‌పేయి కాన్ఫరెన్స్ సెంటర్, అటల్ సేతు, అటల్ బిహారి కల్యాణ మండపం పేరు పెట్టారు.ఇటీవల ఆ రాష్ట్రంలోని ముఘల్‌సరాయ్ రైల్వే స్టేషన్ పేరును దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్‌గా పేరు మార్చడం తెలిసిందే. 2019లో కుంభమేళాకు ముందు అలహాబాద్ పేరును ప్రయాగ్‌రాజ్‌గా పేరు మార్చారు. అలీఘడ్, హరిఘడ్ పేరు మార్పునకు ఆయా మున్సిపాలిటీలు నిర్ణయం తీసుకున్నాయి. మెయిన్‌పురి పేరును మాయాపురి, ఫిరోజాబాద్ పేరును చంద్రా నగర్‌గా మార్చాలన్న ప్రతిపాదనలు కూడా ఉన్నాయి.

# ఇక వెండి వంతు?



హైదరాబాద్: బంగారం ధర కొంతకాలంగా భారీగా పెరిగింది.రెండేళ్ల క్రితం బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి ఆకర్షణీయ లాభాలు వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి పెరిగిపోవడం, అధిక ద్రవ్యోల్బణంతో వివిధ దేశాలు ఇబ్బందులు పడుతూ ఉండటం, వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు, వాణిజ్య అవరోధాల వంటివి బంగారం ధర అనూహ్యంగా పెరిగేందుకు కారణమయ్యాయి. దీనికి తోడు మనదేశం, చైనా సహా మరికొన్ని దేశాల కేంద్ర బ్యాంకులు బంగారాన్ని పెద్దఎత్తున కొనుగోలు చేస్తున్నాయి. ఇందువల్ల బంగారానికి గిరాకీ పెరిగింది. బంగారం ధర (24 క్యారెట్లు- 10 గ్రాములు) గత ఏడాది రూ.62,000 కాగా, ఇప్పుడు రూ.75,000 స్థాయికి పెరిగింది. బంగారంపై మదుపు చేసిన వారికి దాదాపు 20% లాభాలు వచ్చాయి. వెండి ధర ప్రస్తుతం రూ.82,000 వద్ద కనిపిస్తోంది. ఇక్కడి నుంచి వెండి ధరా ఆకర్షణీయంగా పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 'త్వరలోనే కిలో వెండి ధర రూ.1,00,000 పలుకుతుంది' అని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంఓఎఫ్ఎస్ఎల్) తాజా నివేదికలో పేర్కొంది. మదుపరులు వెండిపై పెట్టుబడి పెట్టడానికి ఇది సరైన తరుణమని వివరించింది. ధర తగ్గిన ప్రతిసారీ వెండి కొనుగోలు చేయొచ్చని అభిప్రాయపడింది.కారణాలివీ: వెండి ధరను నిర్ణయించడంలో గనుల్లో ఉత్పత్తి, పారిశ్రామిక డిమాండ్ ప్రధాన పాత్ర పోషిస్తాయి. వెండి గనులు మెక్సికోతో పాటు దక్షిణ అమెరికా దేశాలైన పెరు, చిలీ, బొలీవియా, అర్జెంటీనా దేశాల్లో అధికంగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే వెండిలో ఈ దేశాల వాటా 50% ఉండటం గమనార్హం. ఈ దేశాల్లో రాజకీయంగా అస్థిర పరిస్థితులు ఉండటానికి తోడు, పలు ఇతర కారణాల వల్ల గత దశాబ్దకాలంగా వెండి ఉత్పత్తి పెరగలేదు. అంటే అంతర్జాతీయ మార్కెట్లోకి వెండి సరఫరా అధికంగా లేదు. మరోపక్క వెండిని ఆభరణాల కోసం వినియోగించేది 20% అయితే, పారిశ్రామిక అవసరాల కోసం 80% వాడుతున్నారు. పారిశ్రామిక వినియోగం పెరిగితే వెండి ధర అధికమయ్యే పరిస్థితి ఉంది. ప్రస్తుతం వెండి సరఫరా స్థిరంగా ఉండగా, పారిశ్రామిక వినియోగం పెరిగే పరిస్థితులు కనిపిస్తున్నందున.. సమీప భవిష్యత్తులో వెండి ధర పెరిగే అవకాశం ఉందనేది నిపుణుల విశ్లేషణ. ఇటీవల కాలంలో రాగి, అల్యూమినియం, నికెల్, వెండి.. తదితర లోహాలను పారిశ్రామిక అవసరాల కోసం అధికంగా వినియోగిస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్తు వాహనాలు, బ్యాటరీలు, విద్యుత్తు నిల్వ సదుపాయాల్లో ఈ లోహాల వినియోగం అధికమవుతోంది. అందువల్ల సమీప భవిష్యత్తులో వెండితో పాటు,

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ప్రభుత్వంపై కుట్ర - రాజకీయాల్లోనే మహా దారుణం - జగన్



మంగళగిరి : – 'ఎవరైనా దొంగతనం చేస్తే దొంగోడు అని కేసు పెడతాం. మోసం చేస్తే చీటింగ్ కేసు పెడతాం. మరి మేనిఫెస్టో పేరుతో మోసగించే చంద్రబాబు లాంటి వాళ్ల మీద ఎలాంటి కేసులు పెడదాం"?అని ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.గుంటూరు జిల్లా మంగళగిరిలో శుక్రవారం ఎన్నికల ప్రచార సభలో ఘర్జించారు. అమరావతి ప్రాంతం మంగళగిరిలో ఈ సభకు జనం పోటెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్డీయే కూటమిపై నిప్పులు చెరిగారు. మరీ ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబును తూర్పారబట్టారు. "వీళ్ల కుట్రలు ఏ స్థాయిలో ఉన్నాయంటే .. జగన్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందో.. అక్కడి వర్గాలు ఎక్కడ జగన్ ను తమ వాడిగా భావిస్తున్నారో.. అని అసూయతో కుట్రలకు తెర తీశారని ఆరోపించారు.

**ఎన్నికల ముందే ఎన్ని కుట్రలో..**

" వీళ్లందరూ అవ్వాతాలకు పెన్షన్ రాకుండా చేసిన దౌర్భాగ్యులు. వీళ్ల కుట్రలు ఇంకా ఏ స్థాయిలో ఉన్నాయంటే.. రెండు నెల కిందట బటన్ నొక్కితే ఎన్నికల కోడ్ పేరుతో అక్కచెల్లమ్మలకు డబ్బు వెళ్లకుండా అడ్డుకున్నారు. వీటి మీద స్వయంగా ముఖ్యమంత్రి కోర్టుకు వెళ్లారంటే.. ప్రజాస్వామ్యంలో రాజకీయాలు ఏ స్థాయికి దిగజారాయో అర్థం చేసుకోవాలి"అని వివరించారు. " అంతే కాదు, మీ బిడ్డ జగన్ ఏదీ ఎన్నికల కోసం చేయలేదు. మీ బిడ్డ పాలనలో అలాంటి దాఖలాలూ లేవు. మొదటి రోజు నుంచి ప్రతీ నెలా క్యాలెండర్ ఇస్తూ ఈ నెలల రైతు భరోసా, ఈ నెలలో ఈ పథకం ఇస్తాం అంటూ సంవత్సరం క్రమం తప్పకుండా అందరికీ మంచి చేస్తూ వస్తుంటే ఎన్నికలకు ముందే కుట్రలు, కుతంత్రాలకు తెర తీశారు."అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వం గొంతు పిసికే కుట్ర ఇది**

" మన ప్రజాస్వామ్యంలో ఐదేళ్ల కోసం ప్రభుత్వం ఎన్నుకుంటున్నారు. 57 నెలలకే ఈ ప్రభుత్వం గొంతు పిసికేయాలని చూస్తున్నారు. ఇది కేవలం ప్రభుత్వం గొంతు పికసడం మాత్రమే కాదు. అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలు, రైతులు, పేద విద్యార్థుల గొంతుల్ని నొక్కడమే అని గమనించండి"అని మంగళగిరి ప్రజలను జగన్ కోరారు. మళ్లీ ఇలంటీర్లు ఇంటికే రావాలన్నా.. పేదవాడి భవిష్యత్ బాగుపడాలన్నా.. పథకాలన్నీ కొనసాగాలన్నా.. లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా.. మన పిల్లలు, వారి బడులు, వారి చదువులు ఇవన్నీ బాగుపడాలన్నా.. మన వ్యవసాయమూ, హాస్పిటల్ మెరుగుపడాలన్నా.. ఇవన్నీ జరగగాలంటే ఏం చేయాలి? ఏం చేయాలి?.. బటన్లు ఫ్యాన్ మీద నొక్కాలి. అని జగన్ అభ్యర్థించారు.

**మీ బిడ్డ దగ్గర డబ్బు లేదు ..**

" మంగళగిరి సీటు బీసీల సీటు. వెనుక బడిన వర్గాల సీటు. నేను గతంలో ఆర్కేకు ఇచ్చా. ఇప్పుడు ఆర్కేను త్యాగం చేయమని చెప్పి.. బీసీకి ఇప్పించా. కానీ, అవతల నుంచి పెద్ద పెద్ద నేతలు వచ్చి.. డబ్బు వెదజల్లుతున్నారు. మీ బిడ్డ దగ్గర పెద్దగా డబ్బు లేదు. బటన్లు నొక్కి పంచిపెట్టడమే ఉంది. చంద్రబాబు పాలనలో అంతా దోచుకోవడం.. పంచుకోవడమే. కాబట్టి చంద్రబాబు మాదిరి మీ బిడ్డ దగ్గర డబ్బు లేదు. అందుకే ఆయన గనుక డబ్బు ఇస్తే వద్దు అనకండి తీసుకోండి. ఎందుకంటే ఆ డబ్బు మన దగ్గరి నుంచి దోచుకుందే. కానీ, ఎవరి వల్ల మంచి జరిగింది.. ఎవరు ఉంటే మంచి కొనసాగుతుంది అనేది ఆలోచన చేయండి" అని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి అభ్యర్థిని మురుగుడు లావణ్య, ఎంపీ అభ్యర్థి రోశయ్య, సిట్టింగ్ ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ బెయిల్‌తో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రభావం : విజయన్



తిరువనంతపురం : సుప్రీంకోర్టు తీర్పు ప్రస్తుతం దేశంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందని కేరళ ముఖ్యమంత్రి విజయన్ పేర్కొన్నారు.ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు జూన్ 1 వరకు సుప్రీంకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ జారీ చేసిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు తీర్పు బిజెపిని గట్టి దెబ్బతీసిందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేసేందుకు అన్ని విధాలా యత్నిస్తున్న బిజెపిపై ఈ తీర్పు తీవ్ర ప్రభావం చూపనుందని అన్నారు. ప్రజల విశ్వాసంతో ఎన్నికల్లో పోటీ చేయడానికి బదులుగా బిజెపి ప్రతిపక్షాల నోరు మూయించేందుకు మతపరమైన అంశాలతో పాటు అప్రజాస్వామ్య పద్ధతులను వినియోగిస్తోందని మండిపడ్డారు. అటువంటి అప్రజాస్వామ్య పద్ధతులన్నింటినీ సుప్రీంకోర్టు తీర్పు దెబ్బతీసిందని అన్నారు.

# 'పురం' రూపురేఖలు మారుస్తా : పరిపూర్ణానంద



హిందూపురం : స్వతంత్ర అభ్యర్థిగా తనను గెలిపిస్తే హిందూపురం రూపురేఖలు మారుస్తానని హిందూపురం ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానంద స్వామి తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వాల్మికి విగ్రహంకు పూల మాల వేసి అక్కడి నుంచి పరిపూర్ణానంద స్వామి వేలాది మందితో కలిసి అంబేద్కర్ సర్కిల్ వరకు రోడ్ షో నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా తనను గెలిపిస్తే హిందూపురంలోని 40వేల ఇళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా ప్రతి ఇంటికీ రూ.1లక్ష లబ్ధి చేకూరుస్తానన్నారు. దీంతో పాటు 150 యూనిట్ లు ఉచితంగా కరెంటు అందిస్తానన్నారు. ప్రతి ఇంటికి రోజుకు 40 లీటర్ల శుద్ధ జలాన్ని అందిస్తానని, హిందూపురాన్ని సిల్క్ సిటీగా మారుస్తానన్నారు. 40 సంవత్సరాల టిడిపి పాలనలో పట్టణంలో ప్రతి ఇంటికి నీళ్లు సైతం ఇవ్వని స్థితి ఉందన్నారు. రాజకీయ రంగంలో పార్టీలన్నీ తనను ఒంటరి వాడిని చేసి, నడి రోడ్డుపై వదిలేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచన చేసి బానిసత్వానికి ఓటు వేస్తారా.. బాగుపడడానికి వేస్తారా తేల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లం నరేష్, చారు కీర్తితో పాటు పరిపూర్ణానందస్వామి అభిమానులు పాల్గొన్నారు. బహిరంగ సభలో మాట్లాడుతున్న పరిపూర్ణానంద స్వామి'పురం' రూపురేఖలు మారుస్తా : పరిపూర్ణానందహిందూపురం : స్వతంత్ర అభ్యర్థిగా తనను గెలిపిస్తే హిందూపురం రూపురేఖలు మారుస్తానని హిందూపురం ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానంద స్వామి తెలియజేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వాల్మికి విగ్రహంకు పూల మాల వేసి అక్కడి నుంచి పరిపూర్ణానంద స్వామి వేలాది మందితో కలిసి అంబేద్కర్ సర్కిల్ వరకు రోడ్ షో నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా తనను గెలిపిస్తే హిందూపురంలోని 40వేల ఇళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా ప్రతి ఇంటికీ రూ.1లక్ష లబ్ధి చేకూరుస్తానన్నారు. దీంతో పాటు 150 యూనిట్ లు ఉచితంగా కరెంటు అందిస్తానన్నారు. ప్రతి ఇంటికి రోజుకు 40 లీటర్ల శుద్ధ జలాన్ని అందిస్తానని, హిందూపురాన్ని సిల్క్ సిటీగా మారుస్తానన్నారు.40 సంవత్సరాల టిడిపి పాలనలో పట్టణంలో ప్రతి ఇంటికి నీళ్లు సైతం ఇవ్వని స్థితి ఉందన్నారు. రాజకీయ రంగంలో పార్టీలన్నీ తనను ఒంటరి వాడిని చేసి, నడి రోడ్డుపై వదిలేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఆలోచన చేసి బానిసత్వానికి ఓటు వేస్తారా.. బాగుపడడానికి వేస్తారా తేల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లం నరేష్, చారు కీర్తితో పాటు పరిపూర్ణానందస్వామి అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కూడా తప్పులు చేసింది.. తప్పకుండా మార్చుకుంటాం: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : తమ పార్టీ కూడా తప్పులు చేసిందని, భవిష్యత్తులో తమ రాజకీయాలను మార్చుకోవాల్సి వస్తుందని కాంగ్రెస్ అధినేత, పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శుక్రవారం అన్నారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ కూడా తన రాజకీయాలను మార్చుకోవాలని.. ఇది తప్పక జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కూడా తప్పులు చేసిందని, కాంగ్రెస్ పార్టీలో ఉండి ఈ మాట చెబుతున్నానని స్పష్టం చేశారు.అయితే, కాంగ్రెస్‌కు ఎలాంటి "మార్పు" అవసరమని తాను భావించారో రాహుల్ గాంధీ వివరించలేదు. లక్నోలో సమృద్ధ భారత్ ఫౌండేషన్ నిర్వహించిన "సంవిధాన్ సమ్మేళన్" అనే కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ చక్రవర్తి అని, ప్రధాని కాదని ఆరోపించారు. అతను అతని "ఇద్దరు ముగ్గురు ఫైనాన్షియర్స్" కోసం ఒక ఫ్రంట్ అని కూడా పిలిచారు. లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీ 180 సీట్ల కంటే తక్కువకే పరిమితమవుతుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని కాలేరని.. కావాలంటే తాను లిఖితపూర్వకంగా ఇవ్వగలనని చెప్పారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి యుపీలో జరిగిన ఉమ్మడి ర్యాలీలలో తాను ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు."రాజకీయాల్లో కొందరు అధికారం ఎలా పొందాలని మాత్రమే ఆలోచిస్తారు. నేను దానిలోనే పుట్టాను, దానిపై ఆసక్తి లేదు. కానీ నాకు ఇది ప్రజలకు సహాయపడే సాధనం" అని రాహుల్ గాంధీ అన్నారు.భారతదేశంలో 90 శాతం జనాభాలో ఎస్టీ, ఓబీసీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలు, పేదలకు సమాన భాగస్వామ్యం కల్పించడం లేదని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ తదనంతరం కుల ఆధారిత జనాభా గణన ఆవశ్యకతను తెలియజేశారు. దేశం బలపడాలంటే 90 శాతం మందిని కలుపుకోవాలన్నారు. వీరందరని కలపుకోకుండా కేవలం 10 శాతం మందిని సూపర్ పవర్‌గా మార్చాలనుకుంటున్నారా అని బీజేపీని ప్రశ్నించారు.

# ఎంపీగా గెలిచిన వ్యక్తికి.. వచ్చే నెల జీతం, సౌకర్యాలు ఏంటో తెలుసా?

న్యూఢిల్లీ : ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా కూడా పార్లమెంట్ ఎన్నికల హడావిడి నెలకొంది అన్ని పార్టీలు కూడా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఇక ఆయా పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ప్రచారంలో దూసుకుపోతూ ఓటర్లను ఆకట్టుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ క్రమంలోనే స్పష్టమైన హామీలు ఇస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు అని చెప్పాలి. అయితే ఇలా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో.. ఈ ఎలక్షన్స్ గురించి ఎన్నో ఆసక్తికర విషయాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోతున్నాయి.ఓటు హక్కు యొక్క ఆవశ్యకతను తెలియజేసేలా అటు ఎన్నికల అధికారులు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంకొంతమంది స్వచ్ఛందంగా ఓటు హక్కు పై అవగాహన కనిపిస్తున్నారు అనే విషయం తెలిసిందే. ఇక మరోవైపు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి ప్రతినెల లభించే జీతం ఎంత.. అంతేకాదు ఇతర అలవెన్సులు ఎలా ఉంటాయి అన్న విషయాన్ని తెలుసుకునేందుకు కూడా ఎంతో మంది ఆసక్తిని చూపిస్తున్నారు. ఒకసారి ఆ వివరాలు చూసుకుంటే.పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన వ్యక్తికి ప్రతినెల లక్ష రూపాయల జీతం వస్తుంది అదనంగా అలవెన్స్ లు రూ. 1.30 లక్షలు లభిస్తాయి.ఇక ఎంపికగెలిచిన వ్యక్తికి, ఆయన భార్యకు ప్రతి ఏటా 34 సార్లు ఉచిత విమాన ప్రయాణం. అది కూడా ఫస్ట్ క్లాస్ ఏసీ కోచ్ లో. రోడ్డు రవాణా అయితే కిలోమీటర్ కు 16 రూపాయలు చొప్పున అందుతుంది.పాథలాజికల్ లాబరేటరీ, ఈసీజీ, డెంటల్, చర్మ కంటి ఆరోగ్య సేవలు కూడా ఉచితంగా లభిస్తాయి. ఢిల్లీలో ప్రత్యేకమైన భవనంలో నివాస వసతి కూడా కల్పిస్తారు.ఇక ఎంపీగా గెలిచిన వ్యక్తి మూడు టెలిఫోన్లను వాడుకోవచ్చు. ఏడాదిలో 50వేల కాల్స్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది.ఎంపీ పదవీకాలం పూర్తయిన తర్వాత ఇక ప్రతి నెల 50 వేల రూపాయల పింఛన్ అందుతుంది అని చెప్పాలి.

# ఎలక్షన్ ఎఫెక్ట్: హైవేలపైన భారీ ట్రాఫిక్..!



అమరావతి : రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నికలు హోరాహోరీగానే దూసుకుపోతున్నాయి.. ముఖ్యంగా ఈనెల 13వ తేదీన ఆంధ్రప్రదేశ్లో అసెంబ్లీ లోక్సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తమ ఓటు హక్కును సైతం వినియోగించుకునేందుకు ఆ రాష్ట్ర ఓటర్లంతా కూడా తమ స్వస్థలానికి తిరిగి వెళుతున్నారు.ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాదులో స్థిరపడినటువంటి వారందరూ కూడా అక్కడి నుంచి బయలుదేరి రావడంతో ఒక్కసారిగా రోడ్లన్నీ రద్దీగా మారిపోయాయి.తమ సొంత వాహనాలలో వెళ్లే వారితో హైదరాబాద్ నుంచి విజయవాడ హైవే పైన భారీగానే ట్రాఫిక్ జామ్ అయినట్టుగా తెలుస్తోంది.పోలింగ్ సమయానికి మరో రెండు రోజులు సమయం మాత్రమే మిగిలి ఉండడంతో ఈ రోజు ఉదయం నుంచి హైవే పైన భారీగా రద్దీ కనిపిస్తోంది. ఆయా వాహనాలు విజయవాడ మీదుగా హైదరాబాద్ ,విశాఖపట్నం వంటి ప్రాంతాలకు వెళుతున్నాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్ల పైన వెళుతూ ఉండడంతో చాలా మంది నెమ్మదిగా ముందుకు వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.. ఏది ఏమైనా హైదరాబాద్ శివారు హయత్ నగర్ నుంచి అబ్దుల్లా మేట్ వరకు ట్రాఫిక్ జామ్ అవుతోందట.. ఎల్బీనగర్ విజయవాడ వైపుగా పలు రకాల టోల్ ప్లాజా ల వద్ద నిన్నటి రోజు నుంచి భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడినట్లు తెలుస్తోంది.అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఏపీ ఓటర్లు తమ స్వగ్రామానికి భారీగానే తరలివస్తున్నట్లు కనిపిస్తోంది.. మరి ఏ మేరకు ఈ ఓటర్లు సైతం ఎవరి మీద ప్రభావం చూపిస్తాయి చూడాలి మరి..అయితే ఇప్పటివరకు ఆటో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ కూడా తాము గెలుస్తామంటే తాము గెలుస్తామని ధీమా తో ఉన్నారు.. ముఖ్యంగా ఈసారి ఎన్నికలు కూడా చాలా కీలకంగా మారాయి అన్ని పార్టీలకు.. మరి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఏ పార్టీకి ఓటు వేస్తారనే విషయం పూర్తిగా తెలియాలి అంటే మరో కొద్ది రోజులు ఆగాల్సిందే..

# వైసీపీపై విమర్శలు సరే.. చంద్రబాబు, పవన్ ఆ హామీ ఇవ్వడం మర్చిపోయారే?

అమరావతి : పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆంధ్ర రాజకీయాలు ఎంతలా వేడెక్కాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పచ్చ గడ్డి వేస్తే బగ్గు మంటుంది అనే రేంజ్ లో కూటమిగా ఏర్పడిన టిడిపి, జనసేన, బిజెపి..ఇక ఒంటరిగా పోటీ చేస్తున్న వైసీపీ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో విమర్శలు ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి ఇక అన్ని పార్టీల్లోని కీలక నేతలు, అభ్యర్థులందరూ కూడా ప్రచార రంగంలో దూసుకుపోయి ఇప్పటికే ఓటర్లను ఆకట్టుకునేందుకు సర్వ ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలోనే నేటి నుంచి మద్యం డబ్బు ఏరులై పారే అవకాశం ఉంది అని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే అటు కూటమి నాయకులు ఓటర్లను ఆకట్టుకునేందుకు స్పష్టమైన హామీలు ఇచ్చారు. జగన్ పార్టీ కూడా ఇలాంటి హామీలతోనే ప్రజల మనసులు గెలుచుకునేందుకు ప్రయత్నించింది. అయితే ఒక్క విషయంపై మాత్రం కూటమిలోని మూడు పార్టీల నాయకులు కూడా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం గమనార్హం. 2019లో తాము అధికారంలోకి వస్తే మద్యపాన నిషేధం చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రైవేట్ మద్యం షాపులను తీసేసి ప్రభుత్వమే మద్యం షాప్ లు నడిపింది ధరలు కూడా భారీగా పెంచేస్తుంది.క్రమక్రమంగా మద్యపాన నిషేధం చేస్తాము అంటూ హామీ ఇచ్చింది. కానీ ఇలా మద్యపానం నిషేధం చేయడంలో విఫలమైంది. అయితే దీనినే టార్గెట్గా చేసుకున్న ప్రతిపక్ష పార్టీలు ఇక జగన్ ప్రభుత్వం మద్యపానం నిషేధం చేయడంలో విఫలమైంది అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ ఒక హామీని ఇవ్వడాన్ని మాత్రం మరిచిపోతున్నారు. మద్యపాన నిషేధం విషయంలో వైసీపీని విమర్శిస్తున్న టిడిపి, జనసేనలు తాము అధికారంలోకి వస్తే అదే మద్యపానం నిషేధిస్తామని హామీ ఇవ్వడం లేదు. మద్యంపై వస్తున్న ఆదాయమే అటు ప్రభుత్వాలకు ప్రధాన ఆధారంగా కొనసాగుతుండడం ఇందుకు కారణమని తెలుస్తుంది. అయితే మద్యపానాన్ని నిషేధించడం గురుంచి.. దేవుడెరుగు.. ఇంకా విస్తరించే అవకాశం ఉంది అని కూడా ప్రచారం జరుగుతుంది.

# భారత్ ఎన్నికల్లో మా జోక్యం లేదు



వాషింగ్టన్: భారతదేశ ఎన్నికల్లో తాము జోక్యం చేసుకోవడం లేదని అమెరికా తెలిపింది. ఈ మేరకు రష్యా చేసిన ఆరోపణలను ఖండించింది.తాము ప్రపంచంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తలదూర్చబోమని తెలిపింది. భారత్ ఎన్నికల్లో అక్కడి ప్రజలు నిర్ణయాలు తీసుకుంటారని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు. భారత్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకుంటోందని బుధవారం రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖారోవా ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలను భగ్నం చేసేందుకు, రాజకీయ అస్థిరత సృష్టించేందుకు అగ్రరాజ్యం ప్రయత్నిస్తోందని అన్నారు. అమెరికా గడ్డపై ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూను హత్య చేయాలన్న కుట్రలో భారత్‌కు చెందిన రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) అధికారి పాత్ర ఉందంటూ 'వాషింగ్టన్ పోస్టు' పత్రిక ప్రచురించిన కథనంపైనా ఆమె మండిపడ్డారు. పన్నూ కేసుపై స్పందించేందుకు మిల్లర్ నిరాకరించారు.

# 28 వేల మొబైల్స్ బ్లాక్ చేయండి.. టెల్కోలకు డాట్ ఆదేశం



దిల్లీ: సైబర్ నేరాలతో సంబంధం ఉన్న 28,200 మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయాలని టెలికాం కంపెనీలను డాట్ ఆదేశాలు జారీ చేసింది. అలాగే, 20 లక్షల మొబైల్ కనెక్షన్లను రీవెరిఫై చేయాలని సూచించింది. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర హోంశాఖ, డాట్, పోలీసులు సంయుక్తంగా చేపట్టిన అనాలిసిస్‌లో వీటిని గుర్తించినట్లు డాట్ ఓ ప్రకటనలో తెలిపింది. "హోంశాఖ, పోలీసులతో కలిసి చేపట్టిన అనాలసిస్‌లో 28,200 మొబైల్ హ్యాండ్‌సెట్లను సైబర్ నేరగాళ్లు వినియోగించినట్లు తేలింది. అంతేకాదు ఈ ఫోన్లను వినియోగించి సుమారు 20 లక్షల మొబైల్ కనెక్షన్లను కూడా దుర్వినియోగం చేసినట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఈ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేయడంతో పాటు 20 లక్షల మొబైల్ కనెక్షన్లను రీ వెరిఫై చేయాలి" అని టెలికాం కంపెనీలకు డాట్ ఆదేశాలు జారీ చేసింది. టెలికాం మోసాలకు సంబంధించి రెండు నెలల క్రితం చక్షు పోర్టల్‌ను డాట్ ప్రారంభించింది. ఈ పోర్టల్ ప్రారంభించాక ఫిషింగ్ ఎస్సెమ్మెస్ లు పంపిస్తున్న 52 సంస్థలను బ్లాక్ చేసింది. 348 మొబైల్ హ్యాండ్‌సెట్లను బ్లాక్ చేసింది.

# Rahul Gandhi Needs to Look Within

